తెలుగు దినపత్రిక
# సిరి
People's Voice
వార్త పత్రిక
RNI TG TEL/ 26/A0381
11-08-2026
మంగళవారం హైదరాబాద్
సంపుటి: (volume): 1
సంచిక: (ISSUE): 184
PUBLISHED FROM HYDERABAD
పేజీలు-8 వెల:రూ.4 /–

తెలుగు దినపత్రిక
సిరి
People's Voice
RNI:TGTEL/26/A0381
siridailynews@gmail.com
/siridailynews
@siridailynews
విలేకరులు కావలెను
ఉన్నత ఆశయంతో ముందుకు పోతున్న సిరి దినపత్రిక లో తెలంగాణలోని అన్ని జిల్లా కేంద్రాలకు స్టాఫ్ రిపోర్టర్స్ తో పాటు, అన్ని జిల్లాలోని నియోజకవర్గ కేంద్రాలకు మరియు మండలాలకు విలేకరులు కావలెను.
99897 78881, 7702344303, 9440451575



## వరుణా.. కరుణ చూపవా

- నాగార్జున సాగర్‌లో మహా వరుణ యాగం
- పూర్ణాహుతిలో పాల్గొన్న ముఖ్యమంత్రి దంపతులు
- యాగ క్రతువు ప్రారంభించిన మంత్రి ఉత్తమ్ దంపతులు
- విజయపురి సౌత్‌లో మార్మోగిన వేద ఘోష
- యాదాద్రి వేదపండితుల ఆధ్వర్యంలో ఒక్క రోజు యాగం సమాప్తం

3





# మరోమారు తెలంగాణకు మొండిచేయి

- పాలమూరు ప్రాజెక్టుకు జాతీయ హోదా ఇవ్వలేం
- రాజ్యసభలో రేణుకాచౌదరి ప్రశ్నకు కేంద్రం సమాధానం



న్యూఢిల్లీ, ఆగస్ట్ 10, (సిరి న్యూస్) :
కేంద్రంలోని మోదీ సర్కార్ తెలంగాణకు మరోసారి మొండిచేయి చూపింది. తెలంగాణ సర్కార్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పాలమూరురంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్ట్‌కు జాతీయ హోదా ఇవ్వలేమని చెప్పింది. ఆ ప్రాజెక్ట్‌కు జాతీయ హోదా ఇచ్చే ప్రతిపాదన ప్రస్తుతం తమ పరిశీలనలో లేదని తేల్చిచెప్పింది. ప్రాజెక్టు టెక్నో ఎకనామిక్ అప్రైజల్‌ను ప్రస్తుతం చేపట్టలేమని.. కృష్ణా జలాల వినియోగం, అంతర్రాష్ట్ర అంశాలు ట్రైబ్యునల్ పరిధిలో ఉందని స్పష్టం

మిగతా 3వ పేజీలో..



## నర్సంపేట మెడికల్ కాలేజీకి పెద్ది పేరు పెడతాం

- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

నర్సంపేట, (సిరి న్యూస్):
ఎంతకాలం బతికాం అనేది కాదు.. ఎలా బతికామనేదే ముఖ్యమని బీఆర్ఎస్ వర్కింగ్

మిగతా 2వ పేజీలో..



## తక్షణమే కాళేశ్వరం మోటర్లు ఆన్ చేయండి

- రైతులకు సాగునీటి సమస్యను తీర్చండి
- మంత్రి ఉత్తమ్‌కు హరీష్ రావు లేఖ

2

## ప్రజలకు ఇబ్బందులు లేకుండా ముందస్తు చర్యలు చేపట్టాలి

- డ్రెయిన్లు, క్యాచ్‌పిట్లు, అండర్‌పాస్‌ల నిర్వహణపై దృష్టి పెట్టాలి
- విద్యుత్ మౌలిక వసతుల భద్రతకు ప్రత్యేక పర్యవేక్షణ
- అత్యవసర స్పందన బృందాలు 24 గంటలు అందుబాటులో ఉండాలి
- టీజీఎస్పీడీసీఎల్ సీఎండీ జితేష్ వి. పాటిల్
- వరద ముప్పు ప్రాంతాల్లో ప్రత్యేక చర్యలపై అధికారులతో సమీక్ష





హైదరాబాద్, ఆగస్టు 10 (సిరి న్యూస్):
వర్షాకాలంలో ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని టీజీఎస్పీడీసీఎల్ సీఎండీ జితేష్ వి. పాటిల్ అన్నారు. సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని గచ్చిబౌలిలో సైబరాబాద్ పోలీస్ కమిషనర్ రమేష్ రెడ్డి, ఐపీఎస్ ఆధ్వర్యంలో వర్షాకాల సన్నద్ధతపై వివిధ


మిగతా 2వ పేజీలో..



## మంత్రి పొంగులేటి వర్సెస్ పాడి కౌశిక్‌రెడ్డి

- డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల పంపిణీలో రగడ
- మంత్రులు పొంగులేటి, పొన్నం ప్రభాకర్‌తో ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి వాగ్వాదం
- గత ప్రభుత్వంపై విమర్శలు చేయడంతో వేదికపైనే అభ్యంతరం తెలిపిన ఎమ్మెల్యే
- ప్రభుత్వ వేదికపై రాజకీయాలు వద్దంటూ మంత్రులకు హితవు

2





## ముగిసిన 'సర్' ప్రక్రియ

- రాష్ట్రంలో మొత్తం 3,38,26,448 మంది వోటర్లు

2



## హుస్సేన్‌సాగర్–ప్రకాశం బ్యారేజీ మధ్య సీప్లేన్ సేవలు

- హుస్సేన్‌సాగర్‌లో వాటర్ ఏరోడ్రోమ్ ఏర్పాటుపై సర్వే
- విజయవాడలోనూ త్వరలో ఏఏఐ పరిశీలన
- రేవంత్‌రెడ్డి చొరవతో ప్రతిపాదనకు వేగం
- తెలంగాణ, ఏపీ మధ్య ప్రత్యేక టూరిజం సర్క్యూట్
- ఒక్కో సీ-ప్లేన్‌లో 9 నుంచి 12 మంది ప్రయాణించే అవకాశం

2

## అక్రమాల అడ్డా... ఫతేనగర్ గడ్డ

- మున్సిపల్ చట్టానికే సవాల్..
- ఆకాశమే హద్దుగా నిర్మాణాలు..
- నిబంధనలు బేఖాతరు.. ఐదారు అంతస్తుల అక్రమ నిర్మాణాలు..
- తెరవెనుక మాజీ నేత హస్తం ? అంతా ఆయన మాటే శాసనం..
- డబ్బుంటే చట్టం లెక్కలేదా అంటూ స్థానికుల ప్రశ్నల వర్షం...

3



## బీసీలతోపాటు అన్ని కులాలకు సమానావకాశాలు

- రాజకీయాలకు అతీతంగా పనిచేయాల్సిన అవసరం ఉంది
- స్వయం శక్తితో ఎదిగిన వ్యక్తి సర్వాయి పాపన్న
- సచివాలయం ఎదురుగా మహనీయుల విగ్రహాలు ఏర్పాటు
- పిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ వెల్లడి

2





# మంత్రి పొంగులేటి వర్సెస్ పాడి కౌశిక్‌రెడ్డి

**కమలాపూర్, ఆగస్టు 10, (సిరి న్యూస్):**

హన్మకొండ జిల్లా కమలాపూర్ మండలంలో సోమవారం నిర్వహించిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల పంపిణీ కార్యక్రమం రాజకీయ రగడకు దారితీసింది. రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్ ప్రసంగాల్లో గత ప్రభుత్వంపై చేసిన విమర్శలను హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి వేదికపైనే తప్పుబట్టారు. దీంతో మంత్రులు, ఎమ్మెల్యే మధ్య వాగ్వాదం చోటుచేసుకోగా.. ఇరువర్గాల కార్యకర్తలు నినాదాలు చేయడంతో కొద్దిసేపు ఉద్రిక్త పరిస్థితి నెలకొంది.

**గత ప్రభుత్వంపై మంత్రుల విమర్శలు**

డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల ప్రారంభోత్సవం, లబ్ధిదారులకు పట్టాల పంపిణీ కోసం మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్ కమలాపూర్‌కు వచ్చారు. ఈ సందర్భంగా వారు గత ప్రభుత్వం ఇళ్ల నిర్మాణాలను అసంపూర్తిగా వదిలివేసిందని, రాష్ట్రాన్ని అప్పులపాలు చేసిందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నిధులు కేటాయించి పనులను పూర్తి చేసి లబ్ధిదారులకు ఇళ్లు అందిస్తున్నామని తెలిపారు.

**వేదికపైనే కౌశిక్‌రెడ్డి అభ్యంతరం**

మంత్రుల వ్యాఖ్యలపై అదే వేదికపై ఉన్న పాడి కౌశిక్‌రెడ్డి తీవ్రంగా స్పందించారు. డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను నిర్మించింది కేసీఆర్ ప్రభుత్వమేనని పేర్కొంటూ మంత్రుల వ్యాఖ్యలను తప్పుబట్టారు. వాస్తవాలను మాత్రమే మాట్లాడాలని, ప్రజల కోసం నిర్వహిస్తున్న అధికారిక కార్యక్రమాన్ని రాజకీయ విమర్శలకు వేదికగా మార్చడం సరికాదని అన్నారు. ప్రభుత్వ కార్యక్రమాల్లో గత ప్రభుత్వంపై ఆరోపణలు చేయడం తగదని మంత్రులకు సూచించారు.

**కార్యకర్తల నినాదాలతో ఉద్రిక్తత**

ఎమ్మెల్యే స్పందనతో సభా ప్రాంగణంలో ఉద్రిక్తత పెరిగింది. కాంగ్రెస్, బీఆర్ఎస్ కార్యకర్తలు, మద్దతుదారులు పరస్పరం నినాదాలు చేసుకోవడంతో పరిస్థితి వేడెక్కింది. ఇరువర్గాల మధ్య వాగ్వాదం మరింత ముదరడంతో పోలీసులు వెంటనే జోక్యం చేసుకున్నారు. పరిస్థితి అదుపు తప్పకుండా చర్యలు చేపట్టారు.

**పోలీసుల జోక్యంతో సద్దుమణిగి**

పోలీసులు బీఆర్ఎస్ కార్యకర్తలను అక్కడి నుంచి పంపించి వేయడంతో కొద్దిసేపటికి పరిస్థితి అదుపులోకి వచ్చింది. అనంతరం కార్యక్రమాన్ని కొనసాగించారు. కమలాపూర్ డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల పంపిణీ కార్యక్రమంలో చోటుచేసుకున్న మంత్రులు, ఎమ్మెల్యే మధ్య వాగ్వాదానికి సంబంధించిన దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారాయి. అధికారిక కార్యక్రమంలో రాజకీయ విమర్శలపై జరిగిన ఈ వివాదం స్థానికంగా చర్చనీయాంశమైంది.





# ప్రజలకు ఇబ్బందులు లేకుండా ముందస్తు చర్యలు చేపట్టాలి

**మొదటిపేజీ తరువాయి**

శాఖల అధికారులతో కన్వర్జెన్స్ సమావేశం నిర్వహించారు. సమావేశంలో టీజీఎస్పీడీసీఎల్, వాటర్ వర్క్స్, మున్సిపల్, ట్రాఫిక్ పోలీస్, టౌన్ ప్లానింగ్, ఆర్అండ్‌బీ, హైడ్రా, టీజీఐఐసీ తదితర శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు. వర్షాకాలంలో వరదలు, నీటి నిల్వలు, విద్యుత్ అంతరాయాలు, రహదారి భద్రత వంటి సమస్యలను ముందుగానే గుర్తించి పరిష్కరించాలని సమావేశంలో చర్చించారు. వరద ముప్పు ఉన్న ప్రాంతాల్లో స్టార్మ్ వాటర్ డ్రెయిన్ల డీసిల్టింగ్, ఫ్లైఓవర్ల కింద క్యాచ్‌పిట్ల శుభ్రత, నీరు నిలిచే ప్రాంతాల్లో ప్రత్యేక బృందాల ఏర్పాటు, అండర్‌పాస్‌లలో విద్యుత్ మోటార్ల తనిఖీలు, ప్రమాదకర చెట్ల గుర్తింపు, తొలగింపు వంటి చర్యలను సమీక్షించారు.

**వర్షా కాలంలో సరఫరాకు అంతరాయం లేకుండా..**

వర్షాకాలంలో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగకుండా సంస్థ అప్రమత్తంగా ఉందని జితేష్ వి. పాటిల్ తెలిపారు. నీరు నిలిచే ప్రాంతాల్లో విద్యుత్ స్తంభాలు, డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్లు, ఇతర విద్యుత్ మౌలిక వసతులపై ప్రత్యేక పర్యవేక్షణ చేపడుతున్నామని చెప్పారు. అవసరమైన చోట్ల స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్లను మార్చడం లేదా సురక్షిత ప్రాంతాలకు తరలించడం వంటి చర్యలను వేగంగా చేపడుతున్నట్లు తెలిపారు. చెట్ల కొమ్మల వల్ల విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగకుండా బ్యాటరీ ఆధారిత ట్రీ ప్రూనర్లతో ముందస్తుగా కొమ్మలను తొలగిస్తున్నామని చెప్పారు. మున్సిపల్, ట్రాఫిక్ పోలీస్, టౌన్ ప్లానింగ్, ఆర్అండ్‌బీ, హైడ్రా, వాటర్ వర్క్స్, టీజీఐఐసీ తదితర శాఖలతో సమన్వయం మరింత బలోపేతం చేసి పెండింగ్ పనులను ప్రాధాన్యతా క్రమంలో పూర్తి చేస్తామని సీఎండీ తెలిపారు.

**ప్రత్యేక బృందాల ఏర్పాటు..**

అత్యవసర పరిస్థితుల్లో వేగంగా స్పందించేందుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి, వాహనాలు, యంత్రసామగ్రి, సిబ్బందిని 24 గంటలూ అందుబాటులో ఉంచినట్లు జితేష్ వి. పాటిల్ తెలిపారు. విద్యుత్ సంబంధిత ఫిర్యాదుల పరిష్కారానికి కంట్రోల్ రూమ్‌లు, ఫీల్డ్ సిబ్బందిని అప్రమత్తంగా ఉంచామని చెప్పారు. సైబరాబాద్ సెక్యూరిటీ కౌన్సిల్‌తో సమన్వయంతో డ్రోన్లు, సీసీ కెమెరాలు, ఇతర సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి క్షేత్రస్థాయి కార్యకలాపాలను పర్యవేక్షించాలని సమావేశంలో నిర్ణయించారు. వర్షాకాలంలో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా అన్ని శాఖలు పరస్పర సమన్వయంతో ముందస్తు చర్యలు చేపట్టాలని సైబరాబాద్ పోలీస్ కమిషనర్ రమేష్ రెడ్డి సూచించారు. ప్రజల భద్రత, సౌకర్యాలకు అత్యంత ప్రాధాన్యం ఇస్తూ వర్షాకాలంలో సేవలకు అంతరాయం లేకుండా పనిచేయాలని అధికారులను ఆదేశించారు. సమావేశంలో టీజీఎస్పీడీసీఎల్ అధికారులు పాండ్యా నాయక్, రమేష్, చంద్రశేఖర్, వెంకన్న, శివకృష్ణ ప్రసాద్ తదితరులతో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొని తమ పరిధిలో చేపడుతున్న వర్షాకాల సన్నద్ధత చర్యలను వివరించారు.

# హుస్సేన్‌సాగర్–ప్రకాశం బ్యారేజీ మధ్య సీప్లేన్ సేవలు

**హైదరాబాద్, ఆగస్టు 10, (సిరి న్యూస్):**

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ మధ్య సీప్లేన్ సేవలను అందుబాటులోకి తీసుకొచ్చే ప్రతిపాదన కార్యరూపం దాల్చే దిశగా అడుగులు పడుతున్నాయి. హైదరాబాద్ హుస్సేన్‌సాగర్ నుంచి విజయవాడ ప్రకాశం బ్యారేజీ వరకు సీప్లేన్ సేవలు ప్రారంభించేందుకు ఎయిర్‌పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఏఏఐ) అధికారులు హుస్సేన్‌సాగర్‌లో క్షేత్రస్థాయి పరిశీలన పూర్తి చేశారు. రెండు రాష్ట్రాలను అనుసంధానించే కొత్త పర్యాటక మార్గాన్ని అభివృద్ధి చేయడమే ఈ ప్రాజెక్టు ప్రధాన ఉద్దేశం.



**రేవంత్‌రెడ్డి చొరవతో**

ఢిల్లీ పర్యటనలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడితో సీప్లేన్ ప్రతిపాదనపై చర్చించినట్లు సమాచారం. హుస్సేన్‌సాగర్-ప్రకాశం బ్యారేజీ మార్గంలో సేవలు అందుబాటులోకి వస్తే తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని పర్యాటక ప్రాంతాలను అనుసంధానించే ప్రత్యేక సర్క్యూట్ ఏర్పడుతుందని ఇరువురు అభిప్రాయపడినట్లు తెలుస్తోంది. దీంతో ప్రాజెక్టు కార్యాచరణపై కసరత్తు వేగం పుంజుకుంది.

**వాటర్ ఏరోడ్రోమ్‌పై పరిశీలన**

ఏఏఐ ఉన్నతాధికారుల బృందం ఇటీవల హుస్సేన్‌సాగర్‌ను సందర్శించి సీప్లేన్ కార్యకలాపాలకు అనువైన ప్రాంతాలను పరిశీలించింది. విమానాలు నీటిపై సురక్షితంగా దిగడం, టేకాఫ్ కావడానికి అవసరమైన పరిస్థితులతో పాటు నీటి లోతు, ప్రయాణికుల రాకపోకలకు అనుకూలమైన ప్రాంతాలను అధికారులు పరిశీలించినట్లు సమాచారం. సర్వే ఆధారంగా వాటర్ ఏరోడ్రోమ్ ఏర్పాటుకు సంబంధించిన ప్రాథమిక అంచనాలను సిద్ధం చేయనున్నారు.

**ప్రకాశం బ్యారేజీ వద్ద సర్వే**

హుస్సేన్‌సాగర్ పరిశీలన అనంతరం ఏఏఐ అధికారులు విజయవాడ ప్రకాశం బ్యారేజీ ప్రాంతంలోనూ క్షేత్రస్థాయి అధ్యయనం చేయనున్నారు. రెండు ప్రాంతాల్లో సేకరించిన వివరాలను పరిశీలించిన తర్వాత సీప్లేన్ సేవల నిర్వహణకు సంబంధించిన సాధ్యాసాధ్యాలపై నివేదిక రూపొందించే అవకాశం ఉంది. ఆ నివేదిక ఆధారంగా తదుపరి చర్యలను రెండు రాష్ట్ర ప్రభుత్వాలు చేపట్టనున్నాయి.

**రన్‌వే అవసరం లేదు**

సీప్లేన్‌ల ప్రత్యేకత కారణంగా వీటి కోసం సాధారణ విమానాశ్రయాల్లో ఉండే రన్‌వే అవసరం ఉండదు. నీటి ఉపరితలంపైనే దిగడం, అక్కడి నుంచే గాల్లోకి ఎగరడం వీటి విధానం. ఇందుకోసం నీటిపై వాటర్ ఏరోడ్రోమ్‌లను ఏర్పాటు చేస్తారు. ప్రాథమిక అంచనాల ప్రకారం ఒక్కో సీప్లేన్‌లో 9 నుంచి 12 మంది వరకు ప్రయాణించే అవకాశం ఉంది.

తెలుగు రాష్ట్రాల్లో గతంలో సీప్లేన్‌ల ప్రయోగాత్మక ప్రయాణాలు జరిగినప్పటికీ, ఈసారి క్రమబద్ధమైన సేవలను ప్రారంభించాలన్న లక్ష్యంతో ప్రభుత్వాలు ముందుకు సాగుతున్నాయి. ఏఏఐ తుది నివేదికలో ప్రాజెక్టుకు అనుకూలమైన అంశాలు నిర్ధారణ అయితే తదుపరి అనుమతులు, మౌలిక సదుపాయాల ఏర్పాటుపై చర్యలు చేపట్టే అవకాశం ఉంది. ఈ సేవలు అందుబాటులోకి వస్తే రెండు రాష్ట్రాల మధ్య ప్రయాణంతో పాటు పర్యాటక రంగానికి కూడా కొత్త ఊపునిచ్చే అవకాశముంది.



# తక్షణమే కాళేశ్వరం మోటర్లు ఆన్ చేయండి

**హైదరాబాద్, ఆగస్టు 10 , (సిరి న్యూస్):**

తక్షణమే కాళేశ్వరం మోటర్లు ఆన్ చేసి రైతుల ఇబ్బందులు తొలగించాలని మాజీ మంత్రి హరీష్ రావు డిమాండ్ చేశారు. ఈ మేరకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి హరీష్ రావు లేఖ రాశారు. రిజర్వాయర్లలో నీటిని సకాలంలో నింపకపోవడం వల్ల పంటలు సాగు కాక రైతులు తీవ్ర ఆందోళనలో ఉన్నారని ఆందోళన వ్యక్తం చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు పరిధిలో వివిధ జిల్లాల్లో ఉన్న అన్నపూర్ణ, రంగనాయక సాగర్, మల్లన్న సాగర్, కొండపోచమ్మ సాగర్, బస్వాపూర్ రిజర్వాయర్లను నింపి, సుమారు 4 లక్షల ఎకరాల ఆయకట్టుకు నీరు అందాలని, దానికోసం కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా మిడ్ మానేరు నుంచి మోటర్లను ఆన్ చేసి నీటి పంపింగ్ చేయాలని డిమాండ్ చేశారు. ఒకవైపు ఎల్‌నినో వల్ల తక్కువ వర్షపాతం, మరోవైపు ప్రాజెక్టుల్లో నీళ్లు లేక రైతులు ఆందోళనలో ఉన్నారు. వానాకాలం పంట సాగుకు సాగునీటి కోసం రైతులు ఎదురు చూస్తున్నారు. అదేవిధంగా లోయర్ మానేరు డ్యామ్ పూర్తి నీటి సామర్థ్యం 24 టీఎంసీలు కాగా, ప్రస్తుతం కేవలం 6.9 టీఎంసీల నీటి లభ్యత మాత్రమే ఉందన్నారు. మిడ్ మానేరు నుంచి లోయర్ మానేరుకు నీటిని నింపి ఇంజన్2లోని ఆయకట్టుకు నీరు అందించి రైతులను ఆదుకోవాలని లేఖలో కోరారు. గత యాసంగి పంటలో కాళేశ్వరం ప్రాజెక్టులోని రిజర్వాయర్ల ఆయకట్టు పరిధిలో 4 లక్షల ఎకరాలు సాగైన విషయం గుర్తించి, ఈ వానాకాలం పంటకు, అదేవిధంగా వచ్చే యాసంగి పంటకు కూడా సాగునీరు అందేలా కాళేశ్వరం ప్రాజెక్టు అంతర్భాగంలోని అన్ని రిజర్వాయర్లను నింపాలని డిమాండ్ చేశారు.



# లాల్‌దర్వాజా మహంకాళి భవిష్యవాణి.. పాపాలు, దారుణాలు పెరిగాయని ఆందోళన

**హైదరాబాద్, ఆగస్టు 10, (సిరి న్యూస్):**

లాల్‌దర్వాజా శ్రీ సింహవాహిని మహంకాళి ఆలయంలో బోనాల ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన రంగం కార్యక్రమంలో మాతంగి అనురాధ అమ్మవారి భవిష్యవాణిని వినిపించారు. భక్తుల పూజలు, నైవేద్యాలతో అమ్మవారు సంతోషించారని, పసుపు, కుంకుమలతో భక్తిశ్రద్ధలతో ఆరాధించే వారికి కోరికలు నెరవేర్చి సుభిక్షంగా కాపాడతానని తెలిపారు. సమాజంలో పాపాలు, అనుకోని విపత్తులు, పసిపిల్లలపై జరుగుతున్న ఘోరాలు పెరిగిపోవడంపై ఆమె ఆందోళన వ్యక్తం చేశారు.

**పాపాలు పెరగడంపై ఆందోళన**

తాను శాంతంగా ఉన్నప్పటికీ తనను ఉగ్రరూపంలో చూపిస్తున్నారని మాతంగి అనురాధ పేర్కొన్నారు. కలికాల ప్రభావంతోనే సమాజంలో అనేక దారుణాలు చోటు చేసుకుంటున్నాయని అన్నారు. అయితే భక్తి, ధర్మంతో జీవించే వారికి ముక్తి, శక్తి, అమ్మవారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉంటాయని తెలిపారు. గ్రామగ్రామాన ఉండి ప్రజలను కాపాడతానని అభయమిచ్చారు.

**ఐదు వారాల పాటు శాఖ పూజలు**

రాష్ట్రం, దేశం సుభిక్షంగా ఉండేందుకు ఐదు వారాల పాటు శాఖ పూజలు నిర్వహించాలని భవిష్యవాణిలో సూచించారు. చెడు మార్గంలో నడిచేవారిని, నేరాలకు పాల్పడే వారిని తప్పకుండా శిక్షిస్తానని హెచ్చరించారు. అదే సమయంలో ప్రజా సంక్షేమం కోసం పనిచేసే ప్రభుత్వాలకు అమ్మవారి ఆశీస్సులు కొనసాగుతాయని తెలిపారు.

**భక్తులు భయపడొద్దు**

ధర్మబద్ధమైన జీవనం సాగిస్తూ అమ్మవారిని భక్తిశ్రద్ధలతో పూజించే వారు ఎలాంటి భయాందోళనలకు గురికావాల్సిన అవసరం లేదని మాతంగి అనురాధ పేర్కొన్నారు. భక్తులకు ఎల్లప్పుడూ అమ్మవారి రక్షణ ఉంటుందని భరోసా ఇచ్చారు. బోనాల ఉత్సవాల్లో భాగంగా జరిగిన రంగం కార్యక్రమానికి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

# ముగిసిన ‘సర్’ ప్రక్రియ


- **రాష్ట్రంలో మొత్తం 3,38,26,448 మంది వోటర్లు**

**హైదరాబాద్, ఆగస్ట్ 10, (సిరి న్యూస్):**

రాష్ట్రంలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ఎన్యూమరేషన్ (సర్) పక్రియ ముగిసింది. మొత్తం 3,38,26,448 మంది వోటర్లు ఉన్నట్లు అధికారులు తేల్చారు. 73,95,954 మంది వోటర్లను తొలగించినట్లు సమాచారం. ఇప్పటివరకు 2,64,30,494 ఎన్యూమరేషన్ ఫారాల డిజిటలైజేషన్ పక్రియ పూర్తయ్యింది. దీంతో రాష్ట్రవ్యాప్తంగా 78.14 శాతం డిజిటలైజేషన్ నమోదైంది. అత్యధికంగా యాదాద్రి భువనగిరి జిల్లాలో 94.30 శాతం డిజిటలైజేషన్ పూర్తయ్యింది. ఆ తర్వాతి స్థానాల్లో మెదక్ 90.54 శాతం, సూర్యాపేట 90.43 శాతంతో ఉన్నాయి. ఇక, హైదరాబాద్ 27,74,687 ఎన్యూమరేషన్ ఫారాలతో 58.58 శాతం డిజిటలైజేషన్ పూర్తయి చివరి స్థానంలో నిలిచింది. మేడ్చల్‌మల్కాజిగిరి జిల్లాలో 63.82 శాతం, రంగారెడ్డి జిల్లాలో 64.91 శాతం, కుమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లాలో 89.45 శాతం, జగిత్యాల జిల్లాలో 89.60 శాతం డిజిటలైజేషన్ పూర్తయ్యింది. రెండుసార్లు గడువు పొడిగించినప్పటికీ హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల్లో డిజిటలైజేషన్ శాతం పెరగలేదు. ‘సర్’ పక్రియ పూర్తయినట్లు ఈనెల 12న సీఈవో ప్రకటన చేయనున్నట్లు, 17న ముసాయిదా వోటర్ల జాబితా విడుదల కానున్నట్లు సమాచారం. ఆ తర్వాత నెల రోజులపాటు అభ్యంతరాల స్వీకరణ కొనసాగనుంది. అక్టోబర్ 19న తుది వోటర్ల జాబితా విడుదల కానుంది.

# నర్సంపేట మెడికల్ కాలేజీకి పెద్ది పేరు పెడతాం

**మొదటిపేజీ తరువాయి**



ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. వరంగల్ జిల్లా నర్సంపేటలో మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి సంస్మరణ సభకు సిద్దిపేట ఎమ్మెల్యే, మరో నేత హరీశ్ రావుతో కలిసి హాజరయ్యారు. పెద్ది చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ పెద్ది సుదర్శన్ రెడ్డి అంతిమయాత్రకు లక్షకుపైగా తరలి వచ్చారు.. 12 గంటలపాటు వర్షం పడుతున్నా అంతిమయాత్రలో పాల్గొన్నారు.. ఆయన ఎలాంటి వ్యక్తో తెలిపేందుకు ఇదే నిదర్శనం అన్నారు. పెద్ది కోరుకున్నట్లు వచ్చే రెండేండ్లలో అధికారంలోకి వస్తామన్నారు. తాము అధికారంలోకి వచ్చిన తర్వాత నర్సంపేట మెడికల్ కాలేజీకి పెద్ది సుదర్శన్ రెడ్డి పేరు పెడతామన్నారు. భవిష్యత్ తరాలు గుర్తు చేసుకునే విధంగా ఘన నివాళుల ర్పిద్దామని కేటీఆర్ అన్నారు.

# బీసీలతోపాటు అన్ని కులాలకు సమానావకాశాలు

**హైదరాబాద్, ఆగస్ట్ 10, (సిరి న్యూస్):**

బీసీలతోపాటు అన్ని కులాలకు సమాన అవకాశాలు కల్పించేందుకు రాజకీయాలకు అతీతంగా పనిచేయాల్సిన అవసరం ఉందని టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ అన్నారు. సర్వాయి పాపన్న వంటి వీరుల జీవితాలను ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. సర్వాయి పాపన్న గొప్పతనాన్ని వివరిస్తూ మహేష్ కుమార్ మాట్లాడుతూ ఎంతోమంది రాజులు, చక్రవర్తులు చరిత్రలో ఉన్నప్పటికీ చిన్న జాతిలో పుట్టి పోరాటంతో రాజుగా ఎదిగిన వ్యక్తి సర్వాయి పాపన్న అని అన్నారు. పుట్టుకతోనే చక్రవర్తులుగా మారిన వారితో పోలిస్తే, పాపన్న పోరాడి రాజయ్యారని పేర్కొన్నారు. మేము రాజులమే.. మేము కూడా పాలించగలుగుతాం అనే ఆత్మవిశ్వాసాన్ని పేద, వెనుకబడిన వర్గాల్లో కల్పించిన గొప్ప వ్యక్తి పాపన్న అని మహేష్ కుమార్ అన్నారు. పేద వర్గాల కోసం పాపన్న పోరాటం చేశారని గుర్తు చేశారు. ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కుల పెద్దలతో చర్చించి సర్వాయి పాపన్న విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు మహేష్ కుమార్ తెలిపారు. ఈ విషయంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో కూడా మాట్లాడినట్లు చెప్పారు. సెక్రటేరియట్ ముందు సర్వాయి పాపన్న విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి సూచించినట్లు ఆయన తెలిపారు. త్వరలోనే విగ్రహాన్ని ఆవిష్కరిస్తామని వెల్లడించారు. విగ్రహాలు కేవలం పూలమాలలు వేసేందుకు మాత్రమే కాదని, ఆయా మహనీయుల జీవితాలను ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగేందుకే విగ్రహాలను ఏర్పాటు చేయాలని మహేష్ కుమార్ అన్నారు. సామాజిక సంస్కర్తలు జ్యోతిబా పూలే, సావిత్రిబాయి పూలే విగ్రహాలను కూడా ఆవిష్కరించనున్నట్లు మహేష్ కుమార్ తెలిపారు. సమాజంలోని వెనుకబడిన వర్గాలు, మహిళలు, పేదల కోసం పోరాడిన మహనీయుల స్ఫూర్తిని ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. రాజకీయాలకతీతంగా రాహుల్ గాంధీ పాదయాత్ర చేశారని మహేష్ కుమార్ పేర్కొన్నారు. ఎవరు ఎంతో.. వారికి అంత అనేది రాహుల్ నినాదమని తెలిపారు. అదే నినాదంతో తెలంగాణలో కులగణన చేపట్టామని అన్నారు. రాష్ట్రంలో కులగణనకు అన్ని రాజకీయ పార్టీలు మద్దతు తెలిపాయని చెప్పారు. అయితే అసెంబ్లీలో కులగణనకు మద్దతు ఇచ్చిన బీజేపీ.. కేంద్ర స్థాయిలో మాత్రం దానిని అడ్డుకుంటోందని విమర్శించారు. బీసీలు తమ హక్కుల కోసం పోరాడితే కొందరు దానిని ఇతరులకు వ్యతిరేకంగా చేస్తున్న పోరాటంగా చిత్రీకరిస్తున్నారని మహేష్ కుమార్ అన్నారు. మా హక్కుల కోసం మేము పోరాడితే.. మాకు వ్యతిరేకంగా మాట్లాడుతున్నారని అంటున్నారు. మేము ఎవరికి వ్యతిరేకం కాదని స్పష్టం చేశారు. అన్ని కులాలను కలుపుకుని ముందుకు వెళ్లాల్సిన అవసరం ఉందని అన్నారు. తమ కులం నుంచి వ్యతిరేకత వచ్చే అవకాశం ఉందని తెలిసినా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీసీలకు మద్దతు ఇచ్చారని, కులగణన చేపట్టారని పేర్కొన్నారు. ఎవరినీ ఇబ్బందులకు గురి చేయకుండా అన్ని కులాలను కలుపుకుని సమాన అవకాశాలతో ముందుకు వెళ్లాలని పిలుపునిచ్చారు. మంత్రిగా ఉన్న సమయంలో శ్రీనివాస్ గౌడ్ పార్టీలకు అతీతంగా బీసీల కోసం, కులాల సంక్షేమం కోసం పనిచేశారని మహేష్ కుమార్ పేర్కొన్నారు. తాను పీసీసీ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత బీసీలతో పాటు ఇతర కులాలకు కూడా ప్రాధాన్యత ఇవ్వాలని రాహుల్ గాంధీ సూచించారని తెలిపారు. ఈ క్రమంలో పార్టీ పదవుల్లో కూడా సామాజిక సమతుల్యతకు ప్రాధాన్యత ఇచ్చామని చెప్పారు. 79 శాతం ఉపాధ్యక్ష పదవులను బీసీలకు ఇచ్చామని, అదే సమయంలో అన్ని కులాలకు సమానంగా అవకాశాలు కల్పించామని మహేష్ కుమార్ వెల్లడించారు. కులాల హక్కులు, సామాజిక న్యాయం వంటి అంశాల్లో రాజకీయ పార్టీలకు అతీతంగా కలిసి పనిచేయాల్సిన అవసరం ఉందని అన్నారు. సమాజంలోని అన్ని వర్గాలకు సమాన అవకాశాలు, గౌరవం లభించేలా ముందుకు సాగడమే లక్ష్యంగా ఉండాలని పేర్కొన్నారు.

# వరుణా.. కరుణ చూపవా

**నాగార్జునసాగర్, ఆగస్టు 10 , (సిరి న్యూస్):**

రాష్ట్రంలో విస్తారంగా వర్షాలు కురవాలని దేవీదేవతలను వేడుకుంటూ ప్రభుత్వం నిర్వహించిన మహా వరుణయాగం వేదపండితుల మంత్రోచ్చారణలు, వైదిక క్రతువుల మధ్య శాస్త్రోక్తంగా, భక్తిశ్రద్ధలతో సంపూర్ణమైంది. నాగార్జునసాగర్ తీరంలోని విజయ విహార్ వద్ద కృష్ణా నది ఒడ్డున సోమవారం బ్రహ్మముహూర్తంలో మహా వరుణ యాగం ప్రారంభమైంది. ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి దంపతులు పాల్గొని రుత్వికుల మార్గదర్శకత్వంలో సాయంత్రం ఈ పవిత్ర వరుణ యాగంలో పూర్ణాహుతి సమర్పించారు. దీంతో యాగం సమాప్తమైంది. రాష్ట్రంలో సమృద్ధిగా వర్షాలు కురవాలని, కృష్ణాగోదావరి నదులు పరవళ్లు తొక్కాలని, జలాశయాలు నిండాలని, రైతుల మోముల్లో ఆనందం వెల్లివిరియాలని సంకల్పిస్తూ వేకువ జామునే 108 మంది రుత్వికులు, వేదపండితులు, అర్చకులు ఈ మహా క్రతువులో భాగస్వాములయ్యారు. ఋత్వికులు గోపూజ, ఋష్యశృంగ పూజ, యాగశాల ప్రవేశం చేయించగా నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఆయన సతీమణి, కోదాడ ఎమ్మెల్యే పద్మావతితో కలిసి యాగ క్రతువులో పాల్గొన్నారు. దివ్యమైన ఆధ్యాత్మిక వాతావరణంలో కృష్ణా, గోదావరి పరీవాహక ప్రాంతాల్లో సమృద్ధిగా వర్షాలు కురవాలని ముఖ్యమంత్రి ప్రార్థించారు. రాష్ట్ర ప్రజలందరూ సుఖసంతోషాలతో, సుభిక్షంగా జీవించాలన్న సంకల్పంతో ఈ వరుణ యాగం నిర్వహించామని తెలిపారు. ఒకవైపు శాస్త్రీయ అంచనాలు, ప్రణాళికలతో ప్రభుత్వం ముందుకు వెళ్తూనే వర్షం, వ్యవసాయం, ప్రకృతి, మానవ జీవితం పరస్పర సంబంధాన్ని ప్రతిబింబించే సంస్కృతి, సంప్రదాయాలను గౌరవిస్తూ ప్రకృతి అనుగ్రహించాలని వేడుకున్నారు. వాతావరణ శాఖ అంచనాల ప్రకారం ఎల్ నినో కారణంగా రాష్ట్రంలో ఈసారి వర్షపాతం సాధారణం కంటే తక్కువగా నమోదయ్యే అవకాశం ఉన్న నేపథ్యంలో ప్రభుత్వం ఈ మహా వరుణయాగాన్ని నిర్వహించింది. రాష్ట్రంలో విస్తారంగా వర్షాలు కురవాలి.. కృష్ణా గోదావరి నదులు నిండుగా ప్రవహించాలి.. శ్రీశైలం, నాగార్జునసాగర్‌లతో పాటు అన్ని ప్రాజెక్టులు నిండాలి.. రాష్ట్రంలోని ప్రతి చెరువు, ప్రతి కుంట జలకళతో కళకళలాడాలి.. భూగర్భ జలాలు పెరగాలి.. పంటలు పుష్కలంగా పండాలి.. రైతుల ముఖాల్లో చిరునవ్వులు కనిపించాలి.. రాష్ట్రం సస్యశ్యామలంగా, సుభిక్షంగా, ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలి' అని ముఖ్యమంత్రి వరుణ దేవుడిని ప్రార్థించారు. ఈ యాగంలో శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, కొండా సురేఖ, ప్రభుత్వ సలహాదారులు కె.కేశవరావు, పి.సుదర్శన్ రెడ్డి, మాజీ మంత్రి కె.జానారెడ్డి, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

**క్రతువు ఆరంభించిన మంత్రి ఉత్తమ్ దంపతులు**

సూర్యకిరణాలు కృష్ణమ్మ జలాలను తాకక ముందే నాగార్జునసాగర్ పరిసరాల్లో నిశ్శబ్దాన్ని ఛేదిస్తూ వేదమంత్రాలు మార్మోగాయి. వర్షాలకు అధిదేవత అయిన వరుణుడి కరుణ తెలంగాణపై ప్రసరించాలని కోరుతూ రుత్వికులు చేసిన మంత్రోచ్చారణలతో కృష్ణాతీరం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. యాగశాలలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఋగ్, యజుర్వేద, సామవేద, అథర్వణ వేదాలను వేదపండితులు పారాయణం చేస్తూ క్రతువును ప్రారంభించారు. ప్రధాన యాగ క్రతువు కోసం 32మంది రుత్వికులు యాగశాలలో నిర్దేశించిన స్థానాల్లో ఆశీనులు కాగా మిగిలిన రుత్వికులు నిరంతర వేదపారాయణం, జపంలో పాల్గొన్నారు. చతుర్వేద పారాయణం అనంతరం 11 హోమకుండాల్లో అగ్నిని ప్రజ్వలింపజేసి వరుణ దేవుడిని ఆవాహన చేస్తూ హోమాలు నిర్వహించారు. ఆకాశంజలంభూమిమానవాళి మధ్య సమతుల్యత నెలకొనాలని ఆకాంక్షిస్తూ వేదమంత్రాల నడుమ హోమద్రవ్యాలను అగ్నికి సమర్పించారు.



ఒకవైపు కృష్ణమ్మ విశాల జలరాశి, మరోవైపు హోమకుండాల్లో ఎగసిపడుతున్న అగ్నిజ్వాలలు.. వాటి మధ్య ప్రతిధ్వనించిన వేదఘోషతో సాగర్ తీరం భక్తిభావంతో నిండిపోయింది.

**విజయపురికి వరుణారాధనతో ప్రాచీన అనుబంధం**

వరుణ యాగం నిర్వహించిన ఈ ప్రాంతానికి చారిత్రక ప్రాధాన్యం కూడా ఉందని యాగ నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ ప్రాంతంలో ప్రాచీన కాలంలోనే వరుణారాధన జరిగినట్లు చారిత్రక ఆధారాలున్నాయని వేదపండితులు వివరించారు. వరుణుడితో సంబంధం ఉన్న ఒక ప్రాచీన ప్రతిమ ప్రస్తుతం నల్లగొండ మ్యూజియంలో భద్రపరిచి ఉందని పేర్కొన్నారు. ఈ చారిత్రక నేపథ్యం కారణంగా ప్రస్తుతం జరుగుతున్న మహా వరుణ యాగానికి మరింత ఆధ్యాత్మిక విశిష్టత చేకూరిందని తెలిపారు. శతాబ్దాల కిందట జలాల కోసం ఇదే నేలపై వినిపించిన వరుణ ప్రార్థన ఇప్పుడు మరోసారి కృష్ణమ్మ ఒడ్డున వేదఘోషగా ప్రతిధ్వనించడం యాగానికి ప్రత్యేకతను తీసుకొచ్చింది. యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానం ప్రధాన అర్చకులు ఆచార్య వెంకటాచార్యులు, నరేష్ శర్మ, వెంకటరామశర్మ, ఆదిత్య శర్మతోపాటు పలువురు వేద పండితులు యాగ క్రతువును నిర్వహించారు. రాష్ట్రవ్యాప్తంగా సమృద్ధిగా, సమానంగా వర్షాలు కురవాలని రుత్వికులు ప్రార్థించారు. అంతేకాక కృష్ణా, గోదావరి నదుల ఎగువ పరీవాహక ప్రాంతాలైన కర్ణాటక, మహారాష్ట్రల్లో కూడా విస్తారంగా వర్షాలు కురవాలని, తద్వారా రెండు మహానదులకు నిరంతర ప్రవాహాలు వచ్చి తెలంగాణ జలాశయాలు నిండాలని సంకల్పించారు. చెరువులు కళకళలాడాలని, భూగర్భ జలాలు పెరగాలని, ఖరీఫ్ పంటలకు నీటి కొరత రాకూడదని, రైతాంగం సుభిక్షంగా ఉండాలని వరుణ దేవుడిని ప్రార్థించారు. ప్రస్తుత సీజన్‌లో వర్షపాతం అన్ని ప్రాంతాల్లో ఒకే విధంగా లేకపోవడం, రానున్న రోజుల్లో వర్షాల తీరుపై నెలకొన్న పరిస్థితుల నేపథ్యంలో ఈ ఆధ్యాత్మిక ప్రార్థనకు ప్రత్యేక ప్రాధాన్యం ఏర్పడింది. ఒకవైపు ఇంజినీర్లు జలాశయాల్లో నీటి నిల్వలు, నదుల్లో ప్రవాహాలు, సాగునీటి అవసరాలను నిరంతరం పరిశీలిస్తుంటే మరోవైపు ఆ జలాలన్నింటికీ మూలమైన ఆకాశం వైపు విజయపురి నుంచి వేదమంత్రాలతో ప్రార్థనలు సాగాయి. ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న మహా వరుణ యాగం రోజంతా కొనసాగింది. ఉదయం నుంచి విజయపురిలో కనిపించిన దృశ్యం అపూర్వం. భాష వేల ఏళ్లనాటిది కావచ్చు కానీ ఆ మంత్రాల వెనుక ఉన్న ఆకాంక్ష మాత్రం వరుణుడు కరుణించాలని, తెలంగాణ నేలపై సమృద్ధిగా వర్షాలు కురవాలని, కృష్ణాగోదావరి నదులు పరవళ్లు తొక్కాలని, చెరువులు, జలాశయాలు నిండాలని, ఆకాశం వైపు చూసే అన్నదాత కళ్లలో ఆశ కనిపించాలన్నది మహా వరుణ యాగం సంకల్పమని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. యాగ క్రతువులో దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు, జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్, యాదగిరిగుట్ట ఈవో భవాని శంకర్, డిప్యూటీ ఈవో, దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.

# రైతుకు అండ.. అదే మా ధ్యేయం

- **ఆర్థికంగా అనుకూలించకున్నా రైతు సంక్షేమానికి ప్రాధాన్యం**
- **మాట ప్రకారం ధరణిని బంగాళాఖాతంలో కలిపాం**
- **హన్మకొండలో రైతు మేళాలో రెవెన్యూ మంత్రి పొంగులేటి**

**హనుమకొండ, ఆగస్టు 10, (సిరి న్యూస్):**

రైతును రాజుగా చేయాలనే సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తోందని రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్‌చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు అనుకూలంగా లేకపోయినా రైతు సంక్షేమానికి ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. హనుమకొండ బాలసముద్రంలోని కాళోజీ కళాక్షేత్రంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన జిల్లాస్థాయి రైతు మేళాను మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాక□ర్, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్‌రెడ్డి, రేవూరి ప్రకాశ్‌రెడ్డి, కె.ఆర్.నాగరాజుతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. 'ధరణి'ని బంగాళాఖాతంలో వేస్తామని ఇచ్చిన మాట ప్రకారం బంగాళాఖాతంలో వేశాం.. రైతుల భూములకు శాశ్వత భద్రత కల్పించే భూభారతిని తీసుకొచ్చాం అని మంత్రి పొంగులేటి అన్నారు. గత ప్రభుత్వం తీసుకొచ్చిన ధరణి వ్యవస్థతో రైతులు, భూయజమానులు అనేక సమస్యలు ఎదుర్కొన్నారని, భూ హక్కుల విషయంలో ఏర్పడిన గందరగోళానికి శాశ్వత పరిష్కారం చూపించాల్సిన బాధ్యత తమ ప్రభుత్వంపై పడిందని అన్నారు. రైతు భూమి రైతుదే అనే భరోసా కల్పించడమే భూభారతి ప్రధాన ఉద్దేశమని, భూ రికార్డులను ప్రక్షాళన చేసి పారదర్శకంగా హక్కులు కల్పించేందుకు ప్రభుత్వం ముందుకు సాగుతోందని చెప్పారు. భూములపై స్పష్టమైన హక్కులు, రికార్డులు, మ్యాప్‌లు అందుబాటులో ఉంటే భవిష్యత్తులో భూ వివాదాలు, ఆక్రమణలకు అవకాశం ఉండదన్నారు. రాజకీయ ప్రయోజనాల కోసం కాక రైతు, భూ యజమాని భవిష్యత్ తరాలకు భద్రత కల్పించాలనే చిత్తశుద్ధితో భూభారతి కార్యక్రమాన్ని అమలు చేస్తున్నామని మంత్రి స్పష్టం చేశారు. గత పదేళ్లలో రైతులు, భూ యజమానులు ఎదుర్కొన్న సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపడమే తమ ప్రభుత్వ లక్ష్యమన్నారు. రైతు సంక్షేమం విషయంలో మాటలు చెప్పడం కాదు.. బడ్జెట్‌లో నిధులు పెంచి రైతుకు ఆర్థిక భరోసా కల్పించే చర్యలు చేపడుతున్నామని తెలిపారు. గత ప్రభుత్వం రైతుల కోసం నెలకు సగటున రూ.2,500 కోట్లు ఖర్చు చేస్తే ప్రస్తుత ప్రభుత్వం నెలకు సగటున రూ.5,250 కోట్లు వివిధ రూపాల్లో ఖర్చు చేస్తోందన్నారు. ధాన్యం కొనుగోళ్లలో రైతులకు ఎక్కడైనా ఇబ్బందులు ఎదురైతే వాటిని అంగీకరించి సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. గతంలో గోదాములు, నిల్వ సామర్థ్యం పెంచకపోవడం వల్ల ఏర్పడిన లోటును తమ ప్రభుత్వం అధిగమిస్తోందన్నారు. రైతును రాజకీయాలకు ఉపయోగించుకోవడం కాదు.. రైతుకు అండగా నిలవడమే తమ ప్రభుత్వ లక్ష్యం అని మంత్రి స్పష్టం చేశారు. వర్షాభావ పరిస్థితులు, నీటి లభ్యతను దృష్టిలో ఉంచుకుని రైతులు పంటల ఎంపికలో మార్పులు చేసుకోవాలని, తక్కువ నీటితో మంచి దిగుబడి, ఆదాయం అందించే పంటల వైపు దృష్టి సారించాలని సూచించారు. శాస్త్రవేత్తల సూచనలు ఒకవైపు, రైతుల అనుభవం మరోవైపు.. రెండింటినీ సమన్వయం చేసుకుంటే వ్యవసాయంలో మరిన్ని మంచి ఫలితాలు సాధించవచ్చని మంత్రి పేర్కొన్నారు.

**ప్రతీ పేద కుటుంబానికి దశల వారీగా ఇందిరమ్మ ఇళ్లు**

అర్హులైన ప్రతీ పేద కుటుంబానికి సొంతింటిని అందించి, వారి ఆత్మగౌరవాన్ని నిలబెట్టడమే ఇందిరమ్మ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని మంత్రి పొంగులేటి అన్నారు. పేదల సంక్షేమానికి ఆర్థిక ఇబ్బందులు ఎదురైనా ప్రభుత్వం వెనకడుగు వేయకుండా సంక్షేమ కార్యక్రమాలను కొనసాగిస్తోందని తెలిపారు. హనుమకొండ జిల్లా కమలాపూర్ మండలంలోని మూడు గ్రామాల్లో సుమారు 394 డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను లబ్దిదారులకు అందించే కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. మంత్రి పొంగులేటి మాట్లాడుతూ ఇది ప్రజలు ఎన్నుకున్న ప్రజా ప్రభుత్వమని, పేదల కష్టాలు, బాధలు తీర్చడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం పనిచేస్తోందని చెప్పారు. పేదల గుమ్మం వద్దకే సంక్షేమ పథకాలను చేర్చాలనే సంకల్పంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 35 వేల అసంపూర్తి ఇళ్లను పూర్తి చేసే కార్యక్రమాన్ని చేపట్టామని చెప్పారు. ఇందిరమ్మ ఇళ్ల పథకంలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటికే మొదటి దశలో 4.5 లక్షల ఇళ్లను, రెండో దశలో 2.5 లక్షల ఇళ్లను మంజూరు చేసే ప్రక్రియ చేపట్టామని మంత్రి తెలిపారు. మూడో, నాలుగో దశల్లోనూ ఇళ్లను మంజూరు చేస్తామని, ప్రతిపేద కుటుంబానికి సొంతింటిని అందించే వరకు ప్రభుత్వం నిరంతరం పనిచేస్తుందని స్పష్టం చేశారు. ఇళ్ల కేటాయింపులో ఎలాంటి పక్షపాతం చూపడం లేకుండా ముఖ్యమంత్రి నియోజకవర్గం, మంత్రుల నియోజకవర్గాలతోపాటు ప్రతిపక్ష ఎమ్మెల్యేల నియోజకవర్గాలకు కూడా అర్హత ఆధారంగా ఇళ్లను మంజూరు చేస్తున్నామని తెలిపారు. పేదోడు ఏ కులం, ఏ మతం, ఏ పార్టీకి చెందినవాడన్నది కాక అర్హతే ప్రామాణికంగా ఇళ్లను అందిస్తున్నామన్నారు. నిర్మాణం ఏ దశలో ఉందో పరిశీలించి నిబంధనల ప్రకారం తదుపరి విడత నిధులను విడుదల చేస్తామని తెలిపారు. కాంట్రాక్టర్ల ప్రమేయం లేకుండా లబ్దిదారుల ఖాతాల్లోకి నిధులు చేరేలా ప్రభుత్వం చర్యలు చేపడుతోందన్నారు. లబ్దిదారుల కాలనీల్లో అన్ని మౌలిక వసతులను కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని మంత్రి తెలిపారు. గత ప్రభుత్వాల హయాంలో పేదలకు పరిమిత సంఖ్యలో ఇళ్లు అందించిన పరిస్థితికి భిన్నంగా ప్రజా ప్రభుత్వం దశలవారీగా సుమారు ఎనిమిది లక్షల ఇళ్లను ఇప్పటివరకు మంజూరు చేసి పేదలకు అందించే దిశగా ముందుకు సాగుతోందని మంత్రి తెలిపారు. ఇందిరమ్మ ప్రభుత్వం అంటేనే ఇందిరమ్మ ఇళ్లు.. పేదల ముఖాల్లో సంతోషం చూడటమే అని స్పష్టం చేశారు. కమలాపూర్ మండలంలో డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను అందుకుంటున్న లబ్దిదారులకు శుభాకాంక్షలు తెలిపారు. రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులతో కలిసి అర్హులైన లబ్దిదారులకు రెండు పడక గదుల ఇళ్ల పట్టాలను పంపిణీ చేశారు.

# మత్స్యకారుల సామాజిక భద్రతకు ప్రాధాన్యత

- **ప్రమాదవశాత్తు మరణం, వికలాంగతకు రూ.5 లక్షల వరకు బీమా**
- **మత్స్య, పాడిపరిశ్రమాభివృద్ధి శాఖ మంత్రి శ్రీహరి**

**హైదరాబాద్, ఆగస్టు 10, (సిరి న్యూస్) :**

రాష్ట్రంలోని 4,21,767మంది నమోదిత మత్స్యకారులకు గ్రూప్ ఇన్సూరెన్స్ పథకం (జీఏఐఎస్) అమలుకు ప్రభుత్వం ఆమోదం తెలిపిందని పశు సంవర్ధక, పాడిపారిశ్రామికాభివృద్ధి, మత్స్య, యువజన సర్వీసుల, క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి ఒక ప్రకటనలో తెలిపారు. మత్స్యకారుల సంక్షేమం, జీవనోపాధి భద్రత, సామాజిక రక్షణకు రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు. ప్రమాదవశాత్తు మరణం లేదా శాశ్వత వైకల్యానికి గురైన మత్స్యకారుల కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించాలనే ఉద్దేశంతో ఈ పథకాన్ని అమలు చేస్తున్నట్లు తెలిపారు. 202627లో 18 నుంచి 70 సంవత్సరాల వయస్సు గల 4,21,767 మంది నమోదిత మత్స్యకారులు ఈ పథకం పరిధిలోకి వస్తారని మంత్రి వెల్లడించారు. ఒక్కో లబ్ధిదారునికి రూ.79.96 బీమా ప్రీమియం ఉండగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 60:40 నిష్పత్తిలో ప్రీమియం భరిస్తాయని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం తన వాటాగా రూ.21,34,79,673 చెల్లిస్తుందని, తద్వారా అర్హులైన మత్స్యకారులపై ఎలాంటి ఆర్థిక భారం ఉండదని స్పష్టం చేశారు. బీమా పథకం ద్వారా అందే ప్రయోజనాలు ప్రమాదవశాత్తు మరణం సంభవిస్తే రూ.5.00 లక్షలు, శాశ్వత సంపూర్ణ వైకల్యానికి రూ.5.00 లక్షలు, శాశ్వత పాక్షిక వైకల్యానికి రూ.2.50 లక్షలు, ప్రమాదవశాత్తు హాస్పిటల్‌లో చికిత్స పొందితే గరిష్ఠంగా రూ.25,000 వరకు వైద్య సహాయం 2026 జూన్ 1 నుంచి అమల్లోకి వచ్చే ఈ పాలసీ కాలంలో అర్హులైన ప్రతి నమోదిత మత్స్యకారుడికి నిరంతర బీమా రక్షణ అందేలా మత్స్య శాఖ అన్ని చర్యలు చేపట్టిందని మంత్రి వాకిటి తెలిపారు. మత్స్యకారుల కుటుంబాలకు ప్రమాద సమయంలో అండగా నిలవడంతోపాటు వారి భవిష్యత్తుకు ఆర్థిక భరోసా కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. మత్స్యకారుల సంక్షేమానికి ప్రభుత్వం చేపడుతున్న అనేక కార్యక్రమాల్లో భాగంగా గ్రూప్ ఇన్సూరెన్స్ పథకం కీలకమైనదన్నారు.



## మరోమారు తెలంగాణకు మొండిచేయి

**మొదటిపేజీ తరువాయి**

చేసింది. తెలంగాణ ప్రభుత్వం సమగ్ర ప్రణాళికతో రావాలంటూ పాలమూరురంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్ట్ డీపీఆర్‌ను కేంద్రం తిరిగిన వెనక్కి పంపింది. ప్రాజెక్టుకు కేంద్ర సాయం విషయంలోనూ తుది నిర్ణయం తీసుకోలేదని వెల్లడించింది. ప్రస్తుతం జరుగుతోన్న పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో భాగంగా కాంగ్రెస్ ఎంపీ రేణుకా చౌదరి రాజ్యసభలో పాలమూరురంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్ట్ జాతీయ హోదా గురించి ప్రశ్నించారు. ఈ క్రమంలో ఎంపీ రేణుకా చౌదరి ప్రశ్నకు కేంద్ర జలశక్తి శాఖ సహాయ మంత్రి రాజ్ భూషణ్ చౌదరి లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. పాలమూరురంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్ట్‌కు జాతీయ హోదా ఇచ్చే ప్రతిపాదన ప్రస్తుతం కేంద్రం పరిశీలనలో లేదని స్పష్టం చేశారు. కృష్ణా జల వివాదాల ట్రిబ్యునల్ 2 పరిధిలో అంతర్రాష్ట్ర అంశాలు ఉండటంతో టెక్నోఎకనామిక్ అప్రైజల్ సాధ్యం కాదని, సమగ్ర ప్రణాళికతో డీపీఆర్‌ను మళ్లీ సమర్పించాలని సూచించారు. ప్రాజెక్టుకు సాయం విషయంలోనూ కేంద్ర ప్రభుత్వం తుది నిర్ణయం తీసుకోలేదని వెల్లడించారు. అంతేకాకుండా, ప్రాజెక్టుకు కేంద్ర నిధుల సాయం అందించే విషయంలోనూ ఎలాంటి తుది నిర్ణయం తీసుకోలేదని వెల్లడించింది. జాతీయ ప్రాజెక్టు హోదా అనేది ప్రధానంగా జాతీయ ప్రాధాన్యం, అంతర్రాష్ట్ర లేదా అంతర్జాతీయ జల వివాదాలు లేకపోవడం , గణనీయమైన సాగునీటి సామర్థ్యం ఆధారంగా నిర్దేశిత మార్గదర్శకాల ప్రకారమే ఇస్తామని కేంద్రం పునరుద్ఘాటించింది. కృష్ణా జలాలపై క్లియరెన్సులు, ట్రిబ్యునల్ పరిధిలోని అంశాలు తేలితే తప్ప ఈ ప్రాజెక్టు హోదాపై తదుపరి నిర్ణయం తీసుకోవడం సాధ్యం కాదని కేంద్రం తేల్చిచెప్పింది.

## అక్రమాల అడ్డా... ఫతేనగర్ గడ్డ





**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 10 ( సిరి న్యూస్ ):**

బోయిన్‌పల్లి సర్కిల్ 3 పరిధిలోని ఫతేనగర్ డివిజన్ ప్రస్తుతం అక్రమ నిర్మాణాలకు అడ్డాగా మారిపోయింది. టౌన్ ప్లానింగ్ చట్టాన్ని బహిరంగంగా బేఖాతరు చేస్తూ, నిబంధనలకు విరుద్ధంగా 5 నుంచి 6 అంతస్తుల భారీ భవనాలు రాత్రికి రాత్రే వెలుస్తున్నాయి. అనుమతులు ఉండవు...అభ్యంతరాలు వినరు.. ఏం చేసినా అడిగేవాడే లేడు అన్నట్టుగా సాగుతున్న ఈ నిర్మాణాల పర్వం స్థానికుల్లో తీవ్ర ఆందోళన రేకెత్తిస్తోంది.

**ప్రశ్నిస్తే మౌనమే సమాధానం...**

ఈ అక్రమాలపై అధికారులను ప్రశ్నిస్తే వచ్చే జవాబు ఒక్కటే...నిశ్శబ్దం...ఎందుకంటే, ఈ నిర్మాణాల వెనుక ఒక మాజీ నాయకుడి పేరు గట్టిగా వినిపిస్తోందని స్థానికులు గుసగుసలాడుకుంటున్నారు. ఆయన నోటి మాటే శాసనం, ఆయన సైగే అనుమతి పత్రం అన్నట్టుగా వ్యవహారం నడుస్తోందని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. నిబంధనలకు విరుద్ధంగా ఎన్ని అంతస్తులైనా కట్టేసుకోవచ్చా.? అక్రమాలను అడ్డుకోవాల్సిన నేతే వాటికి వెన్నుదన్నుగా నిలిస్తే ఎలా.? మరి టౌన్ ప్లానింగ్ చట్టం ఎందుకు.? అది కేవలం పేదల కోసమేనా.? లక్షల జీతాలు తీసుకునే అధికారుల పాత్ర ఏంటి.? వారు కేవలం చూసీచూడనట్టు ఉండటానికేనా.? అంటూ స్థానికులు విమర్శిస్తున్నారు.

**ద్వంద్వ పాత్రలో సదరు నేత ?**

అంతేకాదు, ఈ ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తి కేవలం ఒక ప్రజాప్రతినిధి మాత్రమే కాదని, భారీ బిల్డర్ కూడా అని స్థానికులు చెబుతున్నారు. ఒకవైపు ప్రజాసేవకుడి ముసుగు, మరోవైపు నిర్మాణ రంగంలో వ్యాపార సామ్రాజ్యం. ఈ డబుల్ గేమ్ వెనుక అసలు కథ ఏంటన్నది ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది. ఫతేనగర్ వాసులు ఇప్పుడు ఈ అక్రమ వ్యవస్థపై నిప్పులు చెరుగుతున్నారు. డబ్బుంటే చట్టం లెక్కలేనట్టేనా.? సామాన్యుడికో న్యాయం, పలుకుబడి ఉన్నవాడికో న్యాయమా.? అంటూ ప్రశ్నిస్తున్నారు. ఉన్నతాధికారులు తక్షణమే రంగంలోకి దిగి, ఈ అక్రమ నిర్మాణాలపై కఠిన చర్యలు తీసుకోవాలని, ఈ అక్రమ నిర్మాణాలకు ఎవరి అండదండలు ఉన్నా, పెద్ద నేతలైనా సరే చట్టం అందరికి సమానమేనని, ఈ అక్రమ నిర్మాణాలకు కూల్చివేయాలని లేదా సీజ్ చేయాలని డిమాండ్ చేస్తున్నారు. ఈ వ్యవహారం ఎటు మలుపు తిరుగుతుందో వేచి చూడాల్సిందే.

## సమ్మక్క, సారక్కలకు మంత్రి సీతక్క పూజలు

- **అభివృద్ధి పనుల పరిశీలన**

**తాడ్వాయి, ఆగస్టు 10 , (సిరి న్యూస్):**



తాడ్వాయి మండలం మేడారం శ్రీ సమ్మక్కసారలమ్మ వనదేవతలను పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క సోమవారం దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి వనదేవతలకు మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించిన మంత్రి అనసూయ ఆలయ పీటీ బీమ్స్, క్యూ లైన్లు, మీడియా టవర్లు, గ్రానైట్ పనులతోపాటు ఆలయ ప్రాంగణం వెనుక భాగంలో ఏర్పాటు చేయనున్న నూతన క్యూ లైన్ ఏర్పాటు అంశాలను పరిశీలించారు. ఈవో కార్యాలయ పరిసరాలను సందర్శించి అధికారులకు పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు సీహెచ్.మహేందర్ జీ, సంపత్ రావు, గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోతు రవిచందర్, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ రేగ కళ్యాణి, డీపీఓ వెంకయ్య, పూజారుల సంఘం అధ్యక్షుడు సిద్ధబోయిన జగ్గారావు, ఆలయ ఈవో, సంబంధిత జిల్లా అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# రాంచీలో విద్యార్థుల ర్యాలీ

- అసెంబ్లీ వద్ద లాఠీచార్జి

**రాంచీ, ఆగస్టు 10, (సిరి న్యూస్) :**

ఝార్ఖండ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్(జేపీఎస్సీ) పేపర్ లీక్ ఉదంతంపై విద్యార్థుల నిరసనలు తీవ్రమయ్యాయి. ఈ విషయంలో ప్రభుత్వంతో చర్చలు విఫలం కావడంతో విద్యార్థులు అసెంబ్లీ వరకూ ర్యాలీని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు వివిధ జిల్లాల నుంచి వేలాదిగా విద్యార్థులు రాజధాని రాంచీకి తరలివచ్చారు. ప్రభుత్వం తమ డిమాండ్లపై స్పందించాల్సిందేనంటూ విద్యార్థులు నినదించారు. ప్రభుత్వం శాంతిభద్రతల సమస్య తలెత్తకుండా అనేక జాగ్రత్తలు తీసుకుంది. పలు కూడళ్లు, రహదారులపై బ్యారికేడ్లను ఏర్పాటు చేసి సున్నిత పరిస్థితులున్న ప్రాంతంలో పోలీసులను భారీగా మోహరించింది. సోమవారం స్కూళ్లకు సెలవులు ప్రకటించారు. పరీక్షల్లో అక్రమాలపై నిరసన తెలుపుతున్న ఉద్యోగార్థులు జార్ఖండ్ అసెంబ్లీ సమీపంలోని బ్యారికేడ్లను దాటడానికి సోమవారం ప్రయత్నించగా పోలీసులు వాటర్ కెనన్‌లు, బాష్పవాయువు ప్రయోగించి లాఠీఛార్జి చేశారు. పరీక్షల్లో అక్రమాలకు వ్యతిరేకంగా తొమ్మిది రోజులుగా నిరాహార దీక్ష చేస్తున్న జార్ఖండ్ లోక్‌తాంత్రిక్ క్రాంతికారి మోర్చా నాయకుడు దేవేంద్ర నాథ్ మహ్తో 10.5 కిలోల బరువు తగ్గినప్పటికీ ర్యాలీలో పాల్గొన్నారు. ఆయన జార్ఖండ్ మాజీ ముఖ్యమంత్రి షిబు సోరెన్ చిత్రాన్ని చేతబూని కనిపించారు. కాగా, నియామక పరీక్షల్లో అక్రమాల ఆరోపణలపై జేపీఎస్సీ మాజీ చైర్మన్‌ను జార్ఖండ్ సీఐడీ అరెస్టు చేసింది. జూలై 28 నుండి ఆయనను నాలుగుసార్లు విచారించారు.

# రూ.2,000 కోట్ల చిట్‌ఫండ్ మోసం.. ఈడీ సోదాలు

- వెల్ఫేర్ బిల్డింగ్స్ కేసులో రూ.1.01 కోట్ల నగదు, ఆస్తి పత్రాల స్వాధీనం
- విశాఖ, హైదరాబాద్ సహా ఐదు ప్రాంతాల్లో తనిఖీలు
- సంస్థకు చెందిన 182 బ్యాంకు ఖాతాలు స్తంభింపు
- ఆరు విలాసవంతమైన వాహనాలు సీజ్
- పలురాష్ట్రాల్లో వేలాది మంది నుంచి నిధుల సమీకరణ
- పీఎంఎల్‌ఏ కింద దర్యాప్తు ముమ్మరం

**హైదరాబాద్, ఆగస్టు 10, (సిరి న్యూస్):**

తెలుగు రాష్ట్రాల్లో సంచలనం రేపిన బహుకోట్ల చిట్‌ఫండ్, రియల్ ఎస్టేట్ మోసం కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) దర్యాప్తును ముమ్మరం చేసింది. వెల్ఫేర్ బిల్డింగ్స్ అండ్ ఎస్టేట్స్ ప్రైవేట్ లిమిటెడ్‌కు చెందిన కార్యాలయాలు, సంస్థ డైరెక్టర్లు మల్ల విజయ ప్రసాద్, వరహ రామకృష్ణ సత్య శ్రీనివాసరావు అల్లా నివాసాల్లో అధికారులు సోదాలు నిర్వహించారు. విశాఖపట్నం, హైదరాబాద్ సహా ఐదు ప్రాంతాల్లో చేపట్టిన తనిఖీల్లో రూ.1.01 కోట్ల నగదు, కీలక ఆస్తి పత్రాలు, డిజిటల్ పరికరాలను స్వాధీనం చేసుకున్నారు. సంస్థకు సంబంధించిన 182 బ్యాంకు ఖాతాలతో పాటు ఆరు విలాసవంతమైన వాహనాలను స్తంభింపజేశారు.

**రూ.2 వేల కోట్లకు పైగా సమీకరణ**

రియల్ ఎస్టేట్ ప్రాజెక్టులు, డిపాజిట్ పథకాల పేరుతో సంస్థ భారీగా నిధులు సేకరించినట్లు ఈడీ దర్యాప్తులో వెల్లడైంది. ఆంధ్రప్రదేశ్, ఒడిశా, పశ్చిమ బెంగాల్, బిహార్, జార్ఖండ్ తదితర రాష్ట్రాలకు చెందిన వేలాది మంది నుంచి రూ.2,000 కోట్లకు పైగా సమీకరించినట్లు అధికారులు గుర్తించారు. విశాఖపట్నంలో భూములు అందిస్తామని నమ్మించి ప్రజల నుంచి డబ్బులు వసూలు చేసినట్లు దర్యాప్తులో తేలింది.

**పాత పెట్టుబడిదారులకు కొత్త నిధులతో చెల్లింపులు**

పెట్టుబడులు సేకరించిన అనంతరం పలు ప్రాంతాల్లోని బ్రాంచ్ కార్యాలయాలను మూసివేసి సంస్థ కార్యకలాపాలను నిలిపివేసినట్లు అధికారులు గుర్తించారు. కొత్తగా వచ్చిన పెట్టుబడిదారుల సొమ్ముతో గతంలో డబ్బులు పెట్టిన వారికి చెల్లింపులు చేస్తూ, మిగిలిన నిధులను వ్యక్తిగత ప్రయోజనాలకు మళ్లించినట్లు ఈడీ అనుమానిస్తోంది.

**పీఎంఎల్‌ఏ కింద కేసు**

మోసానికి సంబంధించి వివిధ పోలీస్‌స్టేషన్లలో నమోదైన ఎఫ్ఐఆర్‌ల ఆధారంగా ఈడీ పీఎంఎల్‌ఏ కింద కేసు నమోదు చేసింది. సోదాల్లో లభించిన పత్రాలు, డిజిటల్ ఆధారాలు, బ్యాంకు లావాదేవీలను అధికారులు పరిశీలిస్తున్నారు. నిధుల ప్రవాహం, ఆస్తుల కొనుగోళ్లు, పెట్టుబడిదారుల నుంచి సేకరించిన మొత్తాల వినియోగంపై దర్యాప్తు కొనసాగుతోంది.

# కొలంబియాలో భారీ భూకంపం.. 47 మంది మృతి

**బొగోటా, ఆగస్టు 10, (సిరి న్యూస్)**

పశ్చిమ కొలంబియాలో సోమవారం సంభవించిన 7.4 తీవ్రతతో కూడిన భారీ భూకంపం తీవ్ర విషాదాన్ని మిగిల్చింది. ఈ ఘటనలో కనీసం 47 మంది మృతి చెందినట్లు అసోసియేటెడ్ ప్రెస్ (ఏపీ) వెల్లడించింది. ప్రకంపనల ధాటికి పలు ప్రాంతాల్లో భవనాలు కుప్పకూలగా, శిథిలాల కింద మరికొందరు చిక్కుకున్నట్లు సమాచారం. భయాందోళనలకు గురైన వేలాది మంది ఇళ్ల నుంచి బయటకు వచ్చి సురక్షిత ప్రాంతాలకు తరలిపోయారు.

**శాన్ జోస్ డెల్ పాల్మర్ వద్ద కేంద్రం**

చోకో ప్రాంతంలోని శాన్ జోస్ డెల్ పాల్మర్ సమీపంలో భూకంప కేంద్రాన్ని గుర్తించినట్లు అధికారులు తెలిపారు. బొగోటాకు సుమారు 400 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఈ ప్రాంతంలో దాదాపు 4,800 మంది నివసిస్తున్నారు. భూమికి 107 కిలోమీటర్ల లోతులో ప్రకంపనలు సంభవించినట్లు అమెరికా భూగర్భ సర్వే సంస్థ వెల్లడించింది. పొరుగున ఉన్న ఈక్వెడార్‌లోనూ భూకంప ప్రభావం కనిపించింది. పెరీరా నగరంలో 18 మంది మృతి చెందినట్లు మేయర్ మౌరిసియో సలాజర్ తెలిపారు.

**కూలిన చర్చి టవర్**

పెరీరా, కాళీ, క్విబ్డో నగరాల్లో పలు ఇళ్లు, చిన్న భవనాలు దెబ్బతిన్నాయి. మానిజాలెస్‌లోని చారిత్రక నియోగోథిక్ కేథడ్రల్ టవర్ ప్రకంపనల ధాటికి కూలిపోయింది. భవనాల్లో చిక్కుకున్న వారి కోసం సహాయక బృందాలు గాలింపు చర్యలు చేపట్టాయి.

**ఆరు విమానాశ్రయాల్లో సేవలు నిలిపివేత**

భూకంపం కారణంగా పెరీరా, మానిజాలెస్, క్విబ్డో, అర్మేనియా, కార్టాగో, బ్యూనవెంచురా నగరాల్లోని ఆరు విమానాశ్రయాల కార్యకలాపాలకు అంతరాయం ఏర్పడింది. మౌలిక వసతుల భద్రతను పరిశీలించే వరకు విమాన సేవలను తాత్కాలికంగా నిలిపివేసినట్లు పౌర విమానయాన సంస్థ తెలిపింది. సహాయక చర్యలు ముమ్మరం విపత్తు నేపథ్యంలో కొలంబియా ప్రభుత్వం సహాయక చర్యలను వేగవంతం చేసింది. నూతనంగా బాధ్యతలు చేపట్టిన అధ్యక్షుడు అబెలార్డో దే లా ఎస్ప్రియెల్లా శాన్ జోస్ డెల్ పాల్మర్‌లో పరిస్థితిని స్వయంగా పర్యవేక్షిస్తున్నారు.

# దేశ కీర్తి పతాకను రెపరెపలాడించారు

- కామన్‌వెల్త్ క్రీడాకారులకు ప్రధాని మోదీ అభినందనలు



న్యూఢిల్లీ, ఆగస్టు 10 : దేశ కీర్తిపతాకను అంతర్జాతీయ స్థాయిలో నిలిపిన క్రీడాకారులను ప్రధాని మోదీ అభినందించారు. వి□ గెలుపు వి□కే కాదు దేశానికీ గర్వకారణమని వారిని ప్రశంసించారు. భారత బాక్సర్ లవ్లీనాపై ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రశంసల వర్షం కురిపించారు. కామన్వెల్త్ గేమ్స్‌లో పతకాలు సాధించిన అథ్లెట్లు ఆదివారం ప్రధానిని కలవగా వారితో సరదాగా మాట్లాడిన మోదీ అథ్లెట్లకు లడ్డూలు తినిపించారు. ఈ సందర్భంగా బాక్సర్ లవ్లీనా గ్లాస్గోలో చేసిన పనిని ప్రధాని ప్రత్యేకంగా అభినందించారు. ఆ రెస్టారెంటులో ఏం జరిగిందని మోదీ ప్రశ్నించగా 'కామన్వెల్త్ గేమ్స్‌లో మంచి ప్రదర్శన చేశాం.. అది చివరి రోజు.. చాలా సంతోషంగా గడపాల్సిన సందర్భం.. అందుకోసం ఓ రెస్టారెంటుకు వెళ్లాం. అక్కడ హ్యాండ్ టవల్స్‌పై మన దేశ మ్యాప్ సరిగా లేదనిపించింది.. ఇదే విషయాన్ని వారి దృష్టికి తీసుకెళ్లా.. మార్పులు చేస్తామని చెప్పార'ని ఆమె తెలిపింది. ఈశాన్య రాష్ట్రాలతోపాటు కశ్మీర్ పూర్తి భూభాగాలను ఆ చిత్రపటంలో చూపకపోవడంతో సోషల్ వి□డియా వేదికగా లవ్లీనా అభ్యంతరం వ్యక్తం చేసింది. ఆ తర్వాత రెస్టారెంట్ క్షమాపణలు చెబుతూ ఓ ప్రకటనను జారీ చేసింది. సంబరాలు చేసుకుంటున్న సమయంలో వి□రు మ్యాప్ ప్రాముఖ్యతను గుర్తించడం నిజంగా అభినందనీయం అని మోదీ అన్నారు. ఆ వీడియో సాధారణమైంది కాదు.. దేశ ప్రజలు సుదీర్ఘకాలం గుర్తుంచుకుంటారన్నారు. ఇది కావాలనే చేసిందని.. పొరపాటు కాదని అభిమానులు తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. మరో బాక్సర్ నరేంద్ర బేర్వాల్ గతంలో తనకు పాక్ బాక్సర్‌తో ఎదురైన అనుభవాలను ప్రధానితో పంచుకున్నారు. 'పాకిస్థాన్ గురించి ఏం మాట్లాడినా నాకొక స్టోరీ గుర్తుకొస్తుంది సర్. అది 2015 మిలిటరీ గేమ్స్.. నా ఫస్ట్ ఫైట్ పాక్ బాక్సర్‌తో.. అప్పుడు ఉన్నతాధికారులు, సహచరులు ఒకటే చెప్పేవారు.. పాక్ బాక్సర్ చేతిలో మాత్రం ఓడిపోవద్దు.. ఆ మ్యాచ్‌లో వరుసగా రెండు రౌండ్లలో నేనే గెలిచా.. వి□రు 2014లో ప్రధానిగా వచ్చారు.. మా ఆర్మీ కోచ్ పేరు నరేందర్ రాణా.. దానిని ఉద్దేశిస్తూ పాక్ బాక్సర్ 'బ్రదర్ నీతో ఓ విషయం చెప్పాలనుకుంటున్నా.. నీ పేరు నరేందర్. మీ కోచ్ పేరు నరేందర్. వి□ ప్రధాని నరేంద్ర. నాకు ఇక ఈ పేరు అంటేనే ఇష్టం ఉండదు అని అన్నాడు' అని బాక్సర్ చెప్పాడు. ఆ మాటలకు ప్రధాని మోదీ గట్టిగా నవ్వేశారు.

# జేఎన్‌యూలో ఉమర్ ఖాలిద్ పుస్తకంపై చర్చ.. ఇరువర్గాల నినాదాలతో ఉద్రిక్తత

- కార్యక్రమానికి చివరి నిమిషంలో అనుమతి రద్దు.. క్యాంపస్‌లో వేడెక్కిన రాజకీయ వాతావరణం
- 'Fractured Communities' పుస్తకంపై చర్చ
- ఉమర్ ఖాలిద్ విడుదలకు జేఎన్‌యూఎస్‌యూ నినాదాలు
- వ్యతిరేకంగా ఏబీవీపీ మద్దతుదారుల నిరసన
- ఆడిటోరియం అనుమతిని రద్దు చేసిన వర్సిటీ యాజమాన్యం
- చర్చా స్వేచ్ఛను కాపాడతామని విద్యార్థి సంఘం ప్రకటన

**న్యూఢిల్లీ, ఆగస్టు 10, (సిరి న్యూస్):**

జవహర్‌లాల్ నెహ్రూ యూనివర్సిటీ (జేఎన్‌యూ)లో ఉమర్ ఖాలిద్ రచించిన 'Fractured Communities' పుస్తకంపై నిర్వహించిన చర్చా కార్యక్రమం ఉద్రిక్తతకు దారితీసింది. సోమవారం జరిగిన ఈ కార్యక్రమంలో జేఎన్‌యూఎస్‌యూ నేతలు ఉమర్ ఖాలిద్ విడుదలను కోరుతూ నినాదాలు చేయగా, ఏబీవీపీ మద్దతుదారులు దీనిని వ్యతిరేకిస్తూ నినాదాలు చేశారు. దీంతో ఎస్ఎస్ఎస్2 భవనం వెలుపల కొంతసేపు ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి.

**అనుమతి రద్దుతో బయటే చర్చ**

పుస్తకంపై చర్చ నిర్వహించేందుకు విద్యార్థులు ముందుగానే ఆడిటోరియంను బుక్ చేసుకున్నప్పటికీ, వర్సిటీ యాజమాన్యం చివరి నిమిషంలో అనుమతిని రద్దు చేసినట్లు జేఎన్‌యూఎస్‌యూ తెలిపింది. దీంతో కార్యక్రమాన్ని ఎస్ఎస్ఎస్2 భవనం బయట నిర్వహించారు. వందలాది మంది విద్యార్థులు ఇందులో పాల్గొన్నారని విద్యార్థి సంఘం పేర్కొంది.

**ఇరువర్గాల మధ్య నినాదాలు**

ఉమర్ ఖాలిద్ విడుదల చేయాలంటూ జేఎన్‌యూఎస్‌యూ నేతలు నినాదాలు చేశారు. దీనిని వ్యతిరేకిస్తూ ఏబీవీపీ మద్దతుదారులు కూడా నినాదాలు చేయడంతో ఇరువర్గాల మధ్య వాగ్వాద వాతావరణం ఏర్పడింది. కార్యక్రమాన్ని అడ్డుకునేందుకు ఏబీవీపీ మద్దతుదారులు ప్రయత్నించారని జేఎన్‌యూఎస్‌యూ ఆరోపించింది. వక్త నుంచి మైక్రోఫోన్ తీసుకునేందుకు ప్రయత్నించడంతో పాటు ప్యానెలిస్టులతో దురుసుగా వ్యవహరించారని పేర్కొంది. ఈ ఆరోపణలపై ఏబీవీపీ, జేఎన్‌యూ పరిపాలన నుంచి స్పందన వెలువడలేదు.

**చర్చా స్వేచ్ఛపై జేఎన్‌యూఎస్‌యూ ప్రకటన**

ఘటన అనంతరం జేఎన్‌యూఎస్‌యూ ప్రకటన విడుదల చేసింది. విశ్వవిద్యాలయంలో చర్చ, వాదన, భిన్నాభిప్రాయాలకు ఉన్న స్థలాన్ని పరిరక్షించేందుకు కట్టుబడి ఉన్నామని తెలిపింది. ఉమర్ ఖాలిద్‌తో పాటు తాము రాజకీయ ఖైదీలుగా భావిస్తున్న వారికి మద్దతు కొనసాగిస్తామని పేర్కొంది. విద్యా చర్చలను అడ్డుకునే విధంగా ఏబీవీపీ వ్యవహరిస్తోందని ఆరోపించింది. తాజా ఘటనతో జేఎన్‌యూలో మరోసారి రాజకీయ వాతావరణం వేడెక్కింది.

# JPSC పరీక్షల అవకతవకలపై ఈడీ దర్యాప్తు

- విద్యార్థుల ఆందోళనల నేపథ్యంలో కదిలిన దర్యాప్తు సంస్థ
- 14వ ప్రిలిమినరీ పరీక్ష రద్దుకు ప్రభుత్వం అంగీకారం
- సీబీఐ విచారణపై మాత్రం వెనక్కి తగ్గిన ప్రభుత్వం
- 98 శాతం డిమాండ్లు పరిష్కరించామన్న మంత్రి
- విధానసభ ముట్టడికి సిద్ధమైన విద్యార్థులు

**రాంచీ, ఆగస్టు 10, (సిరి న్యూస్):**

జార్ఖండ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ 14వ ప్రిలిమినరీ పరీక్షలో అవకతవకలు జరిగాయన్న ఆరోపణలపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ దర్యాప్తు ప్రారంభించింది. రాష్ట్ర సీఐడీ నమోదు చేసిన ఎఫ్ఐఆర్ ఆధారంగా ఈడీ గత వారం ఎన్‌ఫోర్స్‌మెంట్ కేస్ ఇన్ఫర్మేషన్ రిపోర్ట్ నమోదు చేసింది. జేపీఎస్సీ, జేఎస్ఎస్సీ నియామక పరీక్షల్లో అక్రమాలు జరిగాయంటూ అభ్యర్థులు ఆందోళనలు కొనసాగిస్తున్న నేపథ్యంలో ఈ పరిణామం చోటుచేసుకుంది. విద్యార్థులతో చర్చించిన అనంతరం 14వ జేపీఎస్సీ పరీక్షతో పాటు కొన్ని నియామక పరీక్షలను రద్దు చేసేందుకు ప్రభుత్వం అంగీకరించింది. అయితే సీబీఐ దర్యాప్తు డిమాండ్‌ను మాత్రం తిరస్కరించింది.

**డిమాండ్లలో 98 శాతం అంగీకరించామన్న ప్రభుత్వం**

విద్యార్థులతో జరిగిన చర్చల అనంతరం మంత్రి సుదివ్య కుమార్ సోను మాట్లాడుతూ.. అభ్యర్థులు లేవనెత్తిన అంశాల్లో దాదాపు 98 శాతం డిమాండ్లను ప్రభుత్వం అంగీకరించిందని తెలిపారు. 2023, 2025 సంవత్సరాలకు సంబంధించిన బ్యాక్‌లాగ్ నియామక పరీక్షలతో పాటు 14వ జేపీఎస్సీ పరీక్షను రద్దు చేసేందుకు ప్రభుత్వం సిద్ధమైనట్లు వెల్లడించారు. అయితే జేఎస్ఎస్సీ కంబైన్డ్ గ్రాడ్యుయేట్ లెవల్ పరీక్షను రద్దు చేయడం, అవకతవకలపై సీబీఐతో విచారణ జరిపించాలన్న డిమాండ్లను అంగీకరించలేదని స్పష్టం చేశారు.

సీబీఐ విచారణపై విద్యార్థుల పట్టుదల

ప్రభుత్వ నిర్ణయంపై విద్యార్థులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. తమ ప్రధాన డిమాండ్ అయిన సీబీఐ దర్యాప్తును ప్రభుత్వం పక్కన పెట్టిందని ఆరోపించారు. ప్రభుత్వం 98 శాతం డిమాండ్లు పరిష్కరించిందన్న ప్రకటన వాస్తవ పరిస్థితులకు భిన్నంగా ఉందని విద్యార్థి నాయకులు పేర్కొన్నారు. తాము 13 పరీక్షలను రద్దు చేయాలని కోరగా కేవలం మూడు పరీక్షలను మాత్రమే రద్దు చేసేందుకు ప్రభుత్వం అంగీకరించిందని తెలిపారు.

**సీఐడీ దర్యాప్తుపైనా అనుమానాలు**

నియామక పరీక్షలపై ఇప్పటికే రాష్ట్ర సీఐడీ విచారణ కొనసాగుతున్నప్పటికీ దానిపైనే ఆధారపడటం సరిపోదని విద్యార్థులు అభిప్రాయపడ్డారు. గతంలో కొన్ని వ్యవహారాల్లో సీఐడీ దర్యాప్తుపై అనుమానాలు వ్యక్తమైనందున స్వతంత్ర సంస్థతో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. అక్రమాలకు పాల్పడిన వారిని గుర్తించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలంటే సీబీఐ దర్యాప్తు అవసరమని స్పష్టం చేశారు.

**విధానసభ ముట్టడికి పిలుపు**


ప్రభుత్వ ప్రతిపాదనను తిరస్కరించిన విద్యార్థులు సోమవారం విధానసభ ముట్టడి కార్యక్రమాన్ని చేపట్టాలని నిర్ణయించారు.

## నకిలీ ప్రచారానికి అడ్డుకట్ట వేయాలి..

# మెటాకు కేంద్రం ఆదేశం

- అల్గోరిథమ్‌లో అవసరమైన మార్పులు చేయాలని సూచన..
- డీప్‌ఫేక్‌లపై వేగంగా చర్యలు తీసుకోవాలని స్పష్టీకరణ
- నకిలీ కంటెంట్ వ్యాప్తిని నియంత్రించాలని ఆదేశం
- అల్గోరిథమ్ పనితీరుపై కేంద్రం దృష్టి
- డీప్‌ఫేక్‌లు, మార్ఫ్‌డ్ చిత్రాలను గుర్తించే సాంకేతికతపై సూచనలు
- కంటెంట్ నియంత్రణ వ్యవస్థను బలోపేతం చేయాలని ఆదేశం
- ప్రభుత్వ ఆదేశాలపై వేగంగా స్పందించాలని స్పష్టీకరణ

**న్యూఢిల్లీ, ఆగస్టు 10, (సిరి న్యూస్):**




సోషల్ మీడియా వేదికలపై నకిలీ ప్రచారం, డీప్‌ఫేక్‌లు, మార్ఫ్‌డ్ చిత్రాలు, వీడియోల వ్యాప్తిని అరికట్టేందుకు కేంద్ర ప్రభుత్వం మెటాకు కీలక సూచనలు చేసింది. తప్పుడు సమాచారాన్ని ఎక్కువగా చేరవేసే అవకాశం ఉంటే సోషల్ మీడియా అల్గోరిథమ్‌లో అవసరమైన మార్పులు చేయాలని ఆదేశించింది. చట్టవిరుద్ధమైన కంటెంట్‌పై వేగంగా చర్యలు తీసుకోవడంతో పాటు ప్రభుత్వంతో సమన్వయాన్ని మరింత మెరుగుపరుచుకోవాలని సూచించింది.

**అల్గోరిథమ్‌పై దృష్టి**

ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్ వంటి వేదికల్లో ఏ కంటెంట్ ఎక్కువ మందికి చేరాలి, ఏది పరిమితంగా కనిపించాలనే విషయాన్ని అల్గోరిథమ్ నిర్ణయిస్తుంది. ఈ వ్యవస్థ తప్పుడు లేదా ప్రజలను తప్పుదోవ పట్టించే సమాచారాన్ని విస్తృతంగా వ్యాప్తి చేసేలా ఉండకూడదని కేంద్రం స్పష్టం చేసింది. అవసరమైతే అల్గోరిథమ్ విధానాలను సవరించి నకిలీ ప్రచారాన్ని నియంత్రించాలని మెటాకు సూచించింది.

**డీప్‌ఫేక్‌లపై సాంకేతికత**

డీప్‌ఫేక్‌లు, మార్ఫ్‌డ్ ఫొటోలు, వీడియోలను గుర్తించేందుకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అభివృద్ధి చేయాలని కేంద్రం సూచించింది. చట్టవిరుద్ధమైన కంటెంట్‌ను గుర్తించిన వెంటనే తగిన చర్యలు తీసుకునే విధానాన్ని మరింత సమర్థంగా రూపొందించాలని పేర్కొంది. తప్పుడు కంటెంట్ గుర్తింపు, నియంత్రణకు స్పష్టమైన కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేయాలని కోరింది.

**కంటెంట్ నియంత్రణ బలోపేతం**

సోషల్ మీడియా వేదికలపై కంటెంట్ మోడరేషన్ వ్యవస్థను మరింత పటిష్ఠం చేయాలని కేంద్రం స్పష్టం చేసింది. నకిలీ సమాచారం గుర్తించిన తర్వాత దాని వ్యాప్తిని అడ్డుకునేలా అంతర్గత వ్యవస్థలను మెరుగుపరచాలని సూచించింది. వినియోగదారులకు తప్పుడు సమాచారం చేరకుండా ముందస్తు నియంత్రణ చర్యలు చేపట్టాల్సిన అవసరాన్ని వెల్లడించింది.

**డేటా స్థానికీకరణపై సూచన**

డేటా లోకలైజేషన్‌కు సంబంధించిన నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని కేంద్రం మెటాకు సూచించింది. ప్రభుత్వం ఆదేశించిన సందర్భాల్లో సంబంధిత కంటెంట్‌పై త్వరితగతిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేసింది. కేంద్ర సంస్థలతో సమన్వయం పెంచుకుని చట్టపరమైన అవసరాలకు అనుగుణంగా స్పందించాలని పేర్కొంది. సోషల్ మీడియా వేదికలపై తప్పుడు ప్రచారం, కృత్రిమంగా సృష్టించిన కంటెంట్ ప్రభావాన్ని తగ్గించడమే ఈ చర్యల ప్రధాన ఉద్దేశంగా కేంద్రం తెలిపింది.

## భక్తిశ్రద్ధలతో ఆషాఢం బోనాలు

**పాపన్నపేట ఆగస్టు 10 సిరి న్యూస్ :**



మండల పరిధి లోని అన్నారం గ్రామంలో సోమవారం ఆషాఢం బోనాల వేడుకలను గ్రామస్థులు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని మహిళలు సంప్రదాయ బద్ధంగా బోనాలను నెత్తిన ఎత్తుకుని అమ్మవారికి సమర్పించారు. డప్పు చప్పుళ్ళు, శివసత్తుల పూనకాలు, భక్తుల నినాదాలతో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. ఉదయం నుంచే మహిళలు పెద్ద సంఖ్యలో అమ్మవారి ఆలయం వద్దకు చేరుకున్నారు. ప్రత్యేకంగా అలంకరించిన బోనాలను తీసుకుని ఊరేగింపుగా ఆలయానికి చేరుకుని అమ్మవారికి నైవేద్యంగా సమర్పించారు. అమ్మవారి దర్శనం కోసం భక్తులు బారులు తీరారు. గ్రామంలోని ప్రతి వీధి బోనాల సందడితో కళకళలాడింది. వేడుకల్లో పోతరాజు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. సంప్రదాయ వేషధారణలో పోతరాజు నృత్యాలు, డప్పుల మోత భక్తులను ఆకట్టుకున్నాయి. మహిళలు, యువత, చిన్నారులు ఉత్సాహంగా పాల్గొని బోనాల వేడుకలను విజయవంతం చేశారు. అమ్మవారి ఆశీస్సులతో గ్రామంలో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని, పాడిపంటలు సమృద్ధిగా పండాలని, గ్రామంలో ఎలాంటి కష్టాలు రాకుండా కాపాడాలని భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామ పెద్దలు యువసేన యూత్ సహకారంతో బోనాల వేడుకలు ప్రశాంతంగా, వైభవంగా ముగిశాయి.



## ఎదురెదురుగా ద్విచక్ర వాహనాలు ఢీ

### పాపన్నపేట పంచాయతీ సిబ్బంది దుర్మరణం

**పాపన్నపేట,ఆగస్టు 10 సిరి న్యూస్ :**



ఎదురెదురుగా ద్విచక్ర వాహనాలు ఢీ కొన్న ఘటనలో పాపన్నపేట పంచాయతీ సిబ్బంది దుర్మరణం చెందిన సంఘటన మండల పరిధిలోని యూసుఫ్ పేట గ్రామ శివారులో సోమవారం చోటుచేసుకుంది. స్థానికులు, పోలీసుల సమాచారం మేరకు.. పాపన్నపేట గ్రామానికి చెందిన ఆకుల కృష్ణ (40) పాపన్నపేట పంచాయతీ కార్యాలయంలో కారోబార్ గా విధులు నిర్వహిస్తున్నాడు. సోమవారం ఉదయం తన ద్విచక్రవాహనం పై బంధువైన వెంకట్ తో కలిసి కొత్తపల్లి వైపు నుంచి పాపన్నపేట వైపు వెళుతున్నాడు. ఇదే క్రమంలో ముస్లాపూర్ గ్రామానికి చెందిన కటికె వారు ఇరువురు ద్విచక్రవాహనం పై ముస్లాపూర్ నుండి మెదక్ వైపు వెళుతున్నారు. యూసుఫ్ పేట గ్రామ శివారులోకి రాగానే రెండు ద్విచక్ర వాహనాలు ఎదురుగా ఢీ కొనడంతో రోడ్డుపై పడ్డారు. కృష్ణ తలకు తీవ్ర గాయాలు కావడంతో తీవ్ర రక్త స్రావం అయింది. ఈ విషయం గమనించిన స్థానికులు వెంటనే 108, పాపన్నపేట పోలీసులకు సమాచారం అందివ్వడంతో హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకొని క్షతగాత్రులను మెదక్ ఏరియా ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలోనే కృష్ణ మృతి చెందినట్లు పరీక్షించిన డాక్టర్లు నిర్ధారించారు. కాగా మృతుడికి భార్య, కూతురు ఉన్నారు. ఈ సంఘటనతో పాపన్నపేటలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

## ఏఐటీయూసీ మహాసభలను జయప్రదం చేయాలి..



**రామచంద్రాపురం, ఆగస్టు 10 (సిరి న్యూస్):**

ఏఐటీయూసీ తెలంగాణ రాష్ట్ర నాలుగో మహాసభలను జయప్రదం చేయాలని ఏఐటీయూసీ బీహెచ్ఈఎల్ యూనియన్ అధ్యక్షుడు ఎస్‌డీవీ కృష్ణంరాజు కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. సోమవారం సంగారెడ్డి జిల్లా సమితి ఆధ్వర్యంలో బీహెచ్ఈఎల్ యూనియన్ కార్యాలయంలో మహాసభల పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా కృష్ణంరాజు మాట్లాడుతూ ఏఐటీయూసీ తెలంగాణ రాష్ట్ర నాలుగో మహాసభలు సెప్టెంబర్ 6, 7, 8 తేదీల్లో కరీంనగర్‌లోని పద్మనాయక కళ్యాణ మండపంలో నిర్వహించనున్నట్లు తెలిపారు. స్వాతంత్ర్యానికి పూర్వం నుంచే కార్మికుల హక్కుల కోసం ఏఐటీయూసీ పోరాడుతూ, అనేక కార్మిక చట్టాల సాధనలో కీలక పాత్ర పోషించిందన్నారు. మహాసభల్లో కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బోయిన ప్రసాద్, జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకట రాజం, జిల్లా ఉపాధ్యక్షుడు ఆర్. లింగమయ్య, బీహెచ్ఈఎల్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి వినోద్ కుమార్, రాజ్‌కుమార్, సురేష్ కుమార్, యాదిరెడ్డి, బీహెచ్ఈఎల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి సి. ప్రవీణ్, రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారి కృపతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలి





- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి, మెట్టు కుమార్ యాదవ్,, మాదిరి పృథ్వి రాజ్,
- పటాన్ చెరు లో ఘనంగా బోనాల పండుగ.

**పటాన్ చెరు, ఆగస్టు 10, (సిరి న్యూస్):**

ఆషాఢ మాసం బోనాల పండుగ పర్వదినాన్ని పురస్కరించుకొని సోమవారం ఉదయం పటాన్ చెరు పట్టణంలోని వివిధ కాలనీలలో గల అమ్మవారి దేవాలయాలు, గ్రామ దేవతల ఆలయాలను పటాన్ చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి కృపతో పటాన్చెరు నియోజకవర్గ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని, ప్రతి కుటుంబంలో ఆనందం, శాంతి, సౌభాగ్యం వెల్లివిరియాలని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ఆకాంక్షించారు. ఆషాఢ మాస బోనాల పండుగ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుందని, తరతరాలుగా కొనసాగుతున్న ఈ ఆధ్యాత్మిక వేడుకలను ప్రజలంతా భక్తి శ్రద్ధలతో, ఆనందోత్సాహాలతో నిర్వహించుకోవాలని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయా ఆలయాల నిర్వాహకులు, మాజీ ప్రజా ప్రతినిధులు ఎమ్మెల్యే కి ఘన స్వాగతం పలికి, శాలువాలతో సత్కరించారు. పండుగ సందర్భంగా కాలనీల్లో ఆధ్యాత్మిక సందడి నెలకొంది. ఈ కార్య క్రమంలోఎండి ఆర్ ఫౌండేషన్ అధ్యక్షులు మాదిరి పృథ్వి రాజ్, మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు ఎట్టయ్య, తాజా మాజీ కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటెలిజెంట్ ఐఓటీ నెట్ వర్క్ ఆప్టిమైజేషన్ పై పరిశోధనకు పీహెచ్.డీ.

**పటాన్ చెరు, ఆగస్టు 10, (సిరి న్యూస్):**

హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీ, కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగం పరిశోధక విద్యార్థి యన్నం భరత్ భూషణ్ డాక్టరేట్ కు అర్హత సాధించారు. 'ఐఓటీ నెట్ వర్కులలో ఉమ్మడి వనరుల కేటాయింపు, రద్దీ–అవగాహన రౌటింగ్ కోసం హైబ్రిడ్ ఆప్టిమైజేషన్ వ్యూహాలు: మెటాహ్యూరిస్టిక్, క్వాంటం–ఆధారిత ఫ్రేమ్ వర్కుల పై ఒక సమగ్ర అధ్యయనం' చేసి, ఆయన సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు. ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీ, కంప్యూటర్ సైన్స్ అండ్ సిస్టమ్స్ ఇంజనీరింగ్ విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ ఎస్.అపర్ణ సోమవారం



విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు. ఈ సిద్ధాంత వ్యాసం, భారీ–స్థాయి ఐఓటీ వాతావరణాలలో శక్తి సామర్థ్యం, వనరుల కేటాయింపు, కంజెషన్–అవేర్ రౌటింగ్, నెట్ వర్క్ పనితీరును మెరుగుపరచడానికి వినూత్న హైబ్రిడ్ ఆప్టిమైజేషన్ నమూనాలను అందిస్తుందని వివరించారు. ఈ పరిశోధన, స్కేలబిలిటీని మెరుగుపరచడానికి, కమ్యూనికేషన్ ఆలస్యాన్ని తగ్గించడానికి, వనరుల నిర్వహణను ఆప్టిమైజ్ చేయడానికి, అధునాతన జీవ–ప్రేరిత మెటాహ్యూరిస్టిక్ అల్గారిథమ్, క్రాస్–లేయర్ ఆప్టిమైజేషన్, ఇంటెలిజెంట్ ఎడ్జ్–ఫాగ్–క్లౌడ్ కంప్యూటింగ్ ఫ్రేమ్ వర్కులను ఏకీకృతం చేస్తుందని పేర్కొన్నారు. ప్రస్తుతమున్న ఐఓటీ ప్రోటోకాల్ లతో పోలిస్తే, శక్తి సామర్థ్యం, లేటెన్సీ, త్రూపుట్, రూటింగ్ స్థిరత్వం, నెట్ వర్క్ జీవితకాలంలో గణనీయమైన మెరుగుదల ఉందని సిమ్యులేషన్ ఫలితాలు నిరూపించాయన్నారు. ఈ పరిశోధన ఫలితాలకు స్మార్ట్ సిటీలు, ఆరోగ్య సంరక్షణ, పారిశ్రామిక ఐఓటీ, ప్రెసిషన్ అగ్రికల్చర్, పర్యావరణ పర్యవేక్షణ, ఇంటెలిజెంట్ ట్రాన్స్ పోర్టేషన్ సిస్టములలో విస్తృతమైన అనువర్తనాలు ఉన్నాయని తెలిపారు. ఇవి తదుపరి తరం ఐఓటీ మౌలిక సదుపాయాల అభివృద్ధికి దోహదపడతాయని ఆశాభావం వ్యక్త పరిచారు. డాక్టర్ భరత్ సిద్ధాంత వ్యాసం పీహెచ్.డీ. పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం హైదరాబాదు అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్. రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, కంప్యూటర్ సైన్స్ అండ్ సిస్టమ్స్ ఇంజనీరింగ్ విభాగాధిపతి డాక్టర ఎస్.మహబూబ్ బాషా, పలు విభాగాల అధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది తదితరులు అభినందించినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## కేంద్ర కార్మిక, రైతు వ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలి





- నూతన లేబర్ కోడ్ లు రద్దు చేయాలి
- సిఐటియు జిల్లా అధ్యక్షురాలు బాలమణి- బస్టాండ్ వద్ద రాస్తారోకో, ఆశ కార్యకర్తలతో జైల్‌భరో

**రామాయంపేట, ఆగస్టు 10 (సిరి న్యూస్)**

కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షురాలు బాలమణి డిమాండ్ చేశారు. దేశవ్యాప్త పిలుపులో భాగంగా సోమవారం రామాయంపేటలో సీఐటీయూ ఆధ్వర్యంలో జైల్‌భరో కార్యక్రమం నిర్వహించారు. సీఐటీయూ జిల్లా అధ్యక్షురాలు బాలమణి, పట్టణ అధ్యక్షుడు బాబు ఆధ్వర్యంలో ఆశా కార్యకర్తలు, మున్సిపల్, గ్రామపంచాయతీ పారిశుద్ధ్య కార్మికులు, మధ్యాహ్న భోజన కార్మికులు భారీ ర్యాలీ చేపట్టారు. అనంతరం పట్టణంలోని బస్టాండ్ వద్ద రాస్తారోకో నిర్వహించారు. సుమారు 60 మంది ఆశా కార్యకర్తలు, పారిశుద్ధ కార్మికులు, మధ్యాహ్న భోజన కార్మికులు రాస్తారోకోలో పాల్గొనడంతో కొద్దిసేపు ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. పోలీసులు అక్కడికి చేరుకుని ఆందోళనకారులను అరెస్టు చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా బాలమణి మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కార్మికులు, రైతులు, వ్యవసాయ కార్మికులు, సామాన్య ప్రజలకు వ్యతిరేకంగా విధానాలను అమలు చేస్తోందని విమర్శించారు. కేంద్రం తీసుకొచ్చిన నూతన లేబర్ కోడ్‌లను వెంటనే రద్దు చేసి కార్మికులకు కనీస వేతనాలు, ఉద్యోగ భద్రత, సామాజిక భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరించడం, కార్మిక చట్టాలను మార్చడం ద్వారా కార్మికుల హక్కులను హరించే చర్యలను కేంద్ర ప్రభుత్వం విరమించుకోవాలని కోరారు. గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరును మార్చడంతో పాటు, పథకానికి నిధులు తగ్గించడం, గ్రామీణ పేదల ఉపాధిపై కేంద్రం దెబ్బకొడుతోందని ఆరోపించారు. ఉపాధి హామీ పథకం కింద ఏడాదికి 200 రోజుల పని, రోజుకు రూ.600 కూలి కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రజా పంపిణీ వ్యవస్థను బలోపేతం చేసి ప్రతి కుటుంబానికి నాణ్యమైన బియ్యం అందించాలని, ఆహార భద్రత చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని కోరారు. విద్యుత్ రంగ ప్రైవేటీకరణను నిలిపివేసి రైతులకు ఉచిత విద్యుత్‌ను కొనసాగించాలని, స్మార్ట్ మీటర్ల పేరుతో రైతులపై అదనపు భారం మోపవద్దని అన్నారు. ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీలు, మధ్యాహ్న భోజన కార్మికులు తదితర స్కీమ్ వర్కర్లకు కనీస వేతనాలు, ఉద్యోగ భద్రత, సామాజిక భద్రత కల్పించాలని బాలమణి డిమాండ్ చేశారు. కార్మికులు, రైతులు, వ్యవసాయ కార్మికుల సమస్యలను పరిష్కరించే వరకు ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు పుష్ప, లహరి, బాలేష్, ఇందిరా, దుర్గేశ్, నవీన్, స్వామి, సుజాత, ఎల్లయ్య తో పాటు పలువురు పాల్గొన్నారు.

## పేదల సొంతింటి కలను సాకారం చేయడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం

**ఉమ్మడి వరంగల్ బ్యూరో, ఆగస్టు 10:**

అర్హులైన ప్రతి పేద కుటుంబానికి సొంతింటిని అందించి, వారి ఆత్మగౌరవాన్ని నిలబెట్టడమే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. పేదల సంక్షేమానికి ఆర్థిక ఇబ్బందులు ఎదురైనా ప్రభుత్వం వెనుకడుగు వేయకుండా సంక్షేమ కార్యక్రమాలను కొనసాగిస్తోందని తెలిపారు. సోమవారం హనుమకొండ జిల్లా కమలాపూర్ మండలంలోని మూడు గ్రామాల్లో సుమారు 394 డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను లబ్ధిదారులకు అందించే కార్యక్రమంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్, జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ ఇది ప్రజలు ఎన్నుకున్న ప్రభుత్వమని, పేదల కష్టాలు, బాధలు తీర్చడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. పేదల గుమ్మం వద్దకే సంక్షేమ పథకాలను చేర్చాలనే సంకల్పంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందని తెలిపారు. పేద కుటుంబాల ఆడపిల్లల వివాహాలకు ఆర్థిక భరోసా కల్పించడంతో పాటు, అర్హులైన ప్రతి కుటుంబానికి రేషన్ కార్డులు, సన్నబియ్యం అందిస్తున్నామని మంత్రి తెలిపారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు డైట్ ఛార్జీలను 40 శాతం, కాస్మెటిక్ ఛార్జీలను 200 శాతం పెంచామని పేర్కొన్నారు. సొంతిల్లు అనేది ప్రతి పేద కుటుంబం ఆత్మగౌరవానికి ప్రతీక అని మంత్రి అన్నారు. గతంలో వివిధ దశల్లో అసంపూర్తిగా మిగిలిపోయిన ఇళ్లను కూడా పూర్తి చేసి పేదలకు అందిస్తున్నామని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 35 వేల అసంపూర్తి ఇళ్లను పూర్తి చేసే కార్యక్రమాన్ని చేపట్టామని చెప్పారు. ఇల్లు ఎవరు నిర్మించారన్నది కాకుండా, అర్హత ఉన్న ప్రతి పేద కుటుంబానికి ఇల్లు అందాలన్నదే ప్రభుత్వ విధానమన్నారు.

# కొత్తపల్లి వద్ద బ్రిడ్జిపై అప్రోచ్ రోడ్డు ఎప్పుడు?





- వారం రోజుల్లో అప్రోచ్ రోడ్డు పనులు ప్రారంభించాలి.
- లేకుంటే బీఆర్ఎస్ ఆధ్వర్యంలో భారీ ధర్నా.
- ప్రతిపక్షాలను తిట్టడం మానుకుని అభివృద్ధిపై దృష్టి పెట్టండి.
- మాజీ డిప్యూటీ స్పీకర్ యం. పద్మా దేవేందర్ రెడ్డి

**పాపన్నపేట ఆగస్టు 10 సిరి న్యూస్**

మెదక్ నుంచి బొడ్మెట్‌పల్లి వెళ్లే ప్రధాన మార్గంలోని కొత్తపల్లి వద్ద బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నిర్మించిన బ్రిడ్జిపై అప్రోచ్ రోడ్డు నిర్మాణం చేపట్టకపోవడంపై మాజీ డిప్యూటీ స్పీకర్ ఎం. పద్మా దేవేందర్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం పాపన్నపేట మండల నాయకులతో కలిసి కొత్తపల్లి వద్ద బ్రిడ్జిని పరిశీలించారు. ఈ సందర్భంగా అక్కడి నుంచి రాకపోకలు సాగిస్తున్న వాహనదారులతో మాట్లాడి, బ్రిడ్జి వద్ద ఎదురవుతున్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పద్మా దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ కేసీఆర్ హయాంలో తాను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో రూ.1.40 కోట్లతో కొత్తపల్లి వద్ద బ్రిడ్జి నిర్మించామని తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వం బ్రిడ్జి నిర్మాణాన్ని పూర్తి చేసినప్పటికీ, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు మూడేళ్లు కావస్తున్నా బ్రిడ్జిపై అప్రోచ్ రోడ్డు నిర్మించకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. ప్రస్తుత ఎమ్మెల్యే పదవిలోకి వచ్చి రెండేళ్ల తొమ్మిది నెలలు గడిచినా కొత్తపల్లి బ్రిడ్జిపై కనీసం అప్రోచ్ రోడ్డు నిర్మాణం చేపట్టకపోవడం దారుణమన్నారు. అప్రోచ్ రోడ్డు లేకపోవడంతో మెదక్–బొడ్మెట్‌పల్లి మార్గంలో ప్రయాణించే వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, బ్రిడ్జి వద్ద తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు. ఇప్పటికే పలువురు ప్రమాదాల బారినపడి ప్రాణాలు కోల్పోయినా ప్రభుత్వం, అధికార యంత్రాంగం స్పందించకపోవడం బాధాకరమన్నారు. ప్రజల ప్రాణాలు పోతున్నా ప్రభుత్వానికి, అధికార యంత్రాంగానికి పట్టదా? అని ప్రశ్నించారు. జిల్లా కలెక్టర్, ఆర్అండ్‌బీ అధికారులు, స్థానిక ఎమ్మెల్యే ఈ విషయంపై వెంటనే స్పందించాలని డిమాండ్ చేశారు. కొత్తపల్లి బ్రిడ్జిపై అప్రోచ్ రోడ్డు నిర్మాణ పనులను తక్షణమే చేపట్టి ప్రజల ఇబ్బందులు తొలగించాలని కోరారు. ప్రతిపక్షాలను తిట్టడం మానుకుని అభివృద్ధిపై దృష్టి పెట్టాలని పద్మా దేవేందర్ రెడ్డి సూచించారు. ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు కల్పించడంపై ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు దృష్టి సారించాలని అన్నారు. రాజకీయ విమర్శలకు సమయం కేటాయించే బదులు ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని హితవు పలికారు. వారం రోజుల్లోగా అప్రోచ్ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించకపోతే బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ధర్నా నిర్వహిస్తామని పద్మా దేవేందర్ రెడ్డి హెచ్చరించారు. ప్రజల సమస్య పరిష్కారమయ్యే వరకు పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. వీరి వెంటమాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వెంకటరామిరెడ్డి, కొడపాక సర్పంచ్ పంకజ కాశీనాథ్‌రావు, మాజీ సర్పంచ్‌లు శ్రీనాథ్‌రావు, బద్రి మల్లేశం, నాయకులు సోములు, దుర్గయ్య, అనిల్‌రెడ్డి, బాబాగౌడ్, అంతోని, శ్రీనివాస్‌గౌడ్, మేడిశెట్టి రాము, దండం సామేల్, మల్లేశం, చంద్రన్న తదితరులు ఉన్నారు .



# ఆడపిల్ల పుట్టిందని ఉచితంగా డెలివరీ

- మాట నిలబెట్టుకున్న బాలాజీ నర్సింగ్ హోమ్ యాజమాన్యం
- ఆడపిల్లల పట్ల వివక్షను రూపుమాపేందుకు వినూత్న నిర్ణయం

**రామాయంపేట, ఆగస్టు 10 (సిరి న్యూస్)**



ఆడపిల్ల పుట్టిందంటే భారంగా భావించే ఆలోచనా విధానానికి స్వస్తి పలికి, ఆడశిశువు జననాన్ని ఆనందంగా స్వాగతించాలనే సందేశాన్ని చాటుతోంది రామాయంపేట పట్టణంలోని బాలాజీ నర్సింగ్ హోమ్. ఆడపిల్ల పుడితే ఎలాంటి డెలివరీ ఖర్చులు లేకుండా ఉచితంగా ప్రసవం నిర్వహిస్తామని ప్రకటించిన ఆస్పత్రి యాజమాన్యం.. తాజాగా ఇచ్చిన మాటను నిలబెట్టుకుని ఆదర్శంగా నిలిచింది. రామాయంపేట మండల పరిధిలోని సుతార్‌పల్లి గ్రామానికి చెందిన తిరువాయిముడి ప్రసన్న లక్ష్మి ప్రసవం కోసం బాలాజీ నర్సింగ్ హోమ్‌ను ఆశ్రయించారు. ఈ నెల 5న డాక్టర్ హేమరాజ్ సింగ్ నేతృత్వంలో నిర్వహించిన ప్రసవంలో ఆమెకు ఆడశిశువు జన్మించింది. దీంతో ఆస్పత్రి యాజమాన్యం ముందుగా ప్రకటించిన నిర్ణయం మేరకు ఎలాంటి డెలివరీ ఖర్చులు తీసుకోకుండా ఉచితంగా ప్రసవం నిర్వహించింది. ఈ సందర్భంగా ఆస్పత్రి మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ మాసుల రామరాజు మాట్లాడుతూ.. సమాజంలో ఆడపిల్లల పట్ల ఉన్న వివక్షను తొలగించి, వారి జననాన్ని ఆనందంగా స్వాగతించాలనే ఉద్దేశంతోనే ఈ వినూత్న నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. ఆడపిల్ల పుట్టిన ప్రతి కుటుంబానికి అండగా నిలవాలనే లక్ష్యంతో ఉచిత డెలివరీ సౌకర్యాన్ని కొనసాగిస్తామని పేర్కొన్నారు. ఆడపిల్లలు కుటుంబానికి, సమాజానికి భారమేమీ కాదని, వారికి అబ్బాయిలతో సమానంగా అవకాశాలు, గౌరవం కల్పించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైనా ఉందన్నారు. ఆడశిశువు జననాన్ని కుటుంబ సభ్యులు ఆనందంగా స్వాగతించేలా సమాజంలో చైతన్యం తీసుకురావాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.ఆడపిల్లల జననాన్ని ప్రోత్సహిస్తూ బాలాజీ నర్సింగ్ హోమ్ యాజమాన్యం చేపట్టిన ఈ కార్యక్రమంపై పలువురు అభినందనలు తెలిపారు. వ్యాపార దృక్పథానికి అతీతంగా సామాజిక బాధ్యతతో ముందుకు రావడం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అజాసాగర్, సిబ్బంది ముత్తనోళ్ళ రేఖ, భూమ రాజమణితో పాటు పలువురు ఉన్నారు.

# క్విట్ ఇండియా స్ఫూర్తితో పోరాటాలు ఉధృతం..






- కార్మికుల కనీస వేతనాలు పెంచాలి..
- నాలుగు లేబర్ కోడ్స్ ను రద్దు చేయాలి
- ఈఎస్ఐ కార్మిక సంఘం అధ్యక్షుడు నాయిని నర్సింహారెడ్డి

**రామచంద్రాపురం, ఆగస్టు 10 (సిరి న్యూస్):**

క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో కార్మిక హక్కుల కోసం పోరాటాలను మరింత ఉధృతం చేస్తామని సీఐటీయూ జిల్లా నాయకులు, ఈఎస్ఐ కార్మిక సంఘం అధ్యక్షుడు నాయిని నర్సింహారెడ్డి అన్నారు. కేంద్ర కార్మిక, రైతు, వ్యవసాయ సంఘాల పిలుపులో భాగంగా సోమవారం సీఐటీయూ ఆధ్వర్యంలో రామచంద్రాపురం ఈఎస్ఐ ఆసుపత్రి ఎదుట నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నర్సింహారెడ్డి మాట్లాడుతూ రోజురోజుకు పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కార్మికుల వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్ట్ వ్యవస్థను రద్దు చేయాలని కోరారు. కార్మిక చట్టాలను రద్దు చేసి, యాజమాన్యాలకు అనుకూలంగా నాలుగు లేబర్ కోడ్స్‌ను కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిందని విమర్శించారు. అనేక పోరాటాల ద్వారా సాధించుకున్న ఎనిమిది గంటల పని దినాన్ని 12 గంటలకు పెంచే నిర్ణయం దుర్మార్గమన్నారు. నాలుగు లేబర్ కోడ్స్‌ను రద్దు చేసి పాత కార్మిక చట్టాలను అమలు చేయాలని, పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కనీస వేతనాలను పెంచాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో యూనియన్ కార్యదర్శి సురేష్, నాయకులు యాదయ్య, సంతోష, పోచమ్మతో పాటు కార్మికులు పాల్గొన్నారు.

## ఎస్సై , కానిస్టేబుల్ అభ్యర్థులకు ఉచిత శిక్షణ శిబిరం

- అర్హులైన అభ్యర్థులందరు సద్వినియోగం చేసుకోవాలి.
- అఖిల రాజ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శిక్షణ.
- వాల్ పోస్టర్ విడుదల చేసిన పట్టణ సీఐ మహేష్.




**మెదక్ ఆగస్టు,10(సిరి న్యూస్)**

అర్హులైన ఎస్సై, కానిస్టేబుల్,అభ్యర్థులు ఉచిత శిక్షణ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని మెదక్ పట్టణ సీఐ మహేష్ తెలిపారు. ఉమ్మడి మెదక్ జిల్లాలోని యువతి యువకులకు అఖిలరాజా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత రెసిడెన్షియల్ శిక్షణ శిబిరం ఫౌండేషన్ చైర్మన్ తౌడ సత్యనారాయణ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సోమవారం మెదక్ పట్టణ పోలీస్ స్టేషన్ లో వాల్ పోస్టర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా సీఐ మహేష్ మాట్లాడుతూ నిరుపేద యువతి యువకులు అన్ని వర్గాలకు చెందినవారు ఈ అవకాశాన్ని ఉపయోగించుకొని వారి నైపుణ్యాన్ని బట్టి ఉద్యోగం సాధించాలని ఆయన సూచించారు.ఈ సందర్భంగా ఫౌండేషన్ చైర్మన్ తౌడ సత్యనారాయణ మాట్లాడుతూ ఈనెల 16వ తేదీన రామాయంపేట స్నేహ డిగ్రీ కళాశాలలో పరీక్ష కు హాజరై అర్హత సాధించిన వారికి నాగూర్ కర్నూల్.వట్టెం వద్దా పిసిఎఫ్ ఆధ్వర్యంలో శిక్షణ శిబిరం ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు.ఇంటర్మీడియట్ డిగ్రీ పాసైన యువతీ యువకులు ఈ నెల 16 తేదీన రామాయంపేట స్నేహ డిగ్రీ కళాశాలలో జరుగు అర్హత పరీక్షకు హాజరుకావాలని. అర్హత సాధించిన వారికి సెప్టెంబర్ 1 నుండి శిక్షణ పూర్తయ్యే వరకు పౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత శిక్షణ శిబిరం నిర్వహిస్తామని ఆయన తెలిపారు. క్రమశిక్షణ. అంకిత భావం. సంకల్పశక్తి. విజయానికి మార్గమని ఆయన తెలిపారు. అభ్యర్థులకు ఏదైనా సందేహాలు ఉంటే.7416661182నంబర్ కు ఫోన్ చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది.ఏఎస్ఐ మల్లికార్జున్, రమేష్,శివ తదితరులు పాల్గొన్నారు.

## ఐక్యంగా ఉందాం.. సమస్యలను పరిష్కరించుకుందాం

- జర్నలిస్టుల సమస్యలపై సమష్టి పోరాటం అవసరం
- 11న పటాన్ చెరు నియోజకవర్గస్థాయి సమావేశం


**రామచంద్రాపురం, ఆగస్టు 10 (సిరి న్యూస్):**



జర్నలిస్టులందరూ ఐక్యంగా ఉండి తమ సమస్యల పరిష్కారం కోసం సమష్టిగా పోరాడాలని టీయూడబ్ల్యూజే (ఐజేయూ) సంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు పి. శ్రీనాథ్ పిలుపునిచ్చారు.
సోమవారం రామచంద్రాపురంలో విలేకరులతో మాట్లాడుతూ ఈ నెల 11న రామచంద్రాపురంలోని లక్ష్మీ గార్డెన్స్‌లో పటాన్‌చెరు నియోజకవర్గస్థాయి జర్నలిస్టుల ప్రత్యేక సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు. సమావేశానికి టీయూడబ్ల్యూజే (ఐజేయూ) రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం.ఏ.కె. ఫైజల్ ముఖ్యఅతిథిగా హాజరవుతారని పేర్కొన్నారు. జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించి, వాటి పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై నిర్ణయం తీసుకోనున్నట్లు తెలిపారు. అలాగే పటాన్‌చెరు నియోజకవర్గస్థాయి కమిటీని ఎన్నుకోనున్నట్లు వెల్లడించారు. ఈ సమావేశానికి జిల్లా అధ్యక్షులు బండారు యాదగిరి, రాష్ట్ర అడహక్ కమిటీ సభ్యులు అబ్దుల్ బాసిత్, జిల్లా ప్రధాన కార్యదర్శి రుమాండ్ల అనిల్ కుమార్, ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు ఆసిఫ్, ప్రధాన కార్యదర్శి చిన్న బసవేశ్వర్‌తో పాటు జిల్లా కమిటీ సభ్యులు హాజరవుతారని తెలిపారు. జర్నలిస్టుల హక్కులు, సంక్షేమం, సమస్యల పరిష్కారం కోసం ఐక్యంగా ముందుకు సాగాలని, నియోజకవర్గంలోని జర్నలిస్టులు పెద్ద సంఖ్యలో హాజరై సమావేశాన్ని విజయవంతం చేయాలని శ్రీనాథ్ కోరారు.

## పాత తలుపు పడి ఏడేళ్ల బాలిక మృతి

**వెల్దుర్తి,ఆగస్టు 10, (సిరి న్యూస్):**



వెల్దుర్తి మండల కేంద్రంలో పాత తలుపు పడటంతో తీవ్ర గాయాలపాలై ఏడేళ్ల బాలిక మృతి చెందిన విషాద సంఘటన మండల కేంద్రంలో చోటుచేసుకుంది.

పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. వెల్దుర్తి పంచాయతీ కార్మికుడైన ఆశాల ఏసు కుమార్తె అలేఖ్య (7) సోమవారం ఉదయం ఇంటి బయట ఆడుకుంటోంది. ఈ క్రమంలో అక్కడే పక్కన ఉంచిన పాత తలుపును, ఎక్కేందుకు చిన్నారి ప్రయత్నించింది. ఒక్కసారిగా ఆ తలుపు, ఫ్రేమ్‌తో సహా చిన్నారిపై పడిపోవడంతో ముఖానికి తీవ్ర గాయాలయ్యాయి. గమనించిన కుటుంబసభ్యులు వెంటనే బాలికను చికిత్స నిమిత్తం తూప్రాన్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి బాలిక మృతి చెందింది. ఈ ఘటనపై తమకు ఎలాంటి అనుమానాలు లేవని తండ్రి ఏసు స్పష్టం చేయగా, బి.కరుణాకర్ రెడ్డి SI కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు. కంటికి రెప్పలా చూసుకుంటున్న కుమార్తె కళ్లముందే అనంత లోకాలకు వెళ్లడంతో ఆ కుటుంబంలో తీవ్ర విషాద ఛాయలు అలముకున్నాయి.



# గుంత పూడ్చేందుకు ముందుకొచ్చిన కాంగ్రెస్ నాయకుడు

- అడ్డుకున్న మాజీ ఎంపీపీ?
- సొంత ఖర్చులతో మరమ్మతులు చేపడుతుంటే అభ్యంతరం తెలిపిన జంగం శ్రీనివాస్
- గ్రామపంచాయతీ అనుమతి లేకుండా పనులు ఎలా చేస్తారంటూ ప్రశ్న
- ప్రజల ఇబ్బందుల దృష్ట్యా స్వచ్ఛందంగా పనులు చేపట్టామని మురళి పంతులు వెల్లడి
- రెండు మూడు రోజుల్లో పనులు చేపడతామని హామీ ఇచ్చిన జంగం శ్రీనివాస్



**పెద్ద శంకరంపేట. ఆగస్టు 10, (సిరి న్యూస్):**

పెద్ద శంకరంపేట పట్టణంలోని ప్రధాన రహదారిపై ఏర్పడిన భారీ గుంత రెండు వర్గాల మధ్య చిచ్చు రేపింది. బ్యాంక్ ముందు రహదారిలో ఏర్పడిన భారీ గుంత ను పెద్ద శంకరంపేట మండల కాంగ్రెస్ నాయకుడు మురళి పంతులు తన సొంత ఖర్చులతో గుంతను పూడ్చేందుకు స్వచ్ఛందంగా మరమ్మతు పనులు చేపట్టేందుకు ముందుకు వచ్చారు. అయితే పనులు ప్రారంభించే సమయంలో పట్టణ సర్పంచ్ జంగం రేణుక భర్త, మాజీ ఎంపీపీ జంగం శ్రీనివాస్ అక్కడికి వచ్చి అభ్యంతరం వ్యక్తం చేసినట్లు మురళి పంతులు తెలిపారు. గ్రామ పంచాయతీ అనుమతి లేకుండా పంచాయతీ పరిధిలో పనులు చేపట్టడం సరి కాదని శ్రీనివాస్ పేర్కొన్నట్లు తెలిపారు. అనేక నెలలుగా గుంత అలాగే ఉండటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మురళి పంతులు అన్నారు. గుంతలో వాహనాలు పడటంతో పలువురు వాహనదారులు గాయ పడుతున్నారని, ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ఎలాంటి రాజకీయ ఉద్దేశం లేకుండా సొంత డబ్బులతో స్వచ్ఛందంగా మరమ్మతులు చేయించేందుకు ముందుకు వచ్చామని తెలిపారు. గ్రామ పంచాయతీ అనుమతి లేకుండా పంచాయతీ పరిధిలో ఎలాంటి పనులు చేపట్టవద్దని జంగం శ్రీనివాస్ చెప్పడంతో ఇరు వర్గాల మధ్య కొద్ది సేపు వాగ్వాదం చోటు చేసుకుంది. ఈ సందర్భంగా ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని గుంత ను పూడ్చాల్సిన అవసరం ఉందని మురళి పంతులు పేర్కొన్నారు. దీంతో జంగం శ్రీనివాస్ స్పందిస్తూ రెండు మూడు రోజుల్లో గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో గుంతను పూడ్చి మరమ్మతు పనులు చేపడతామని హామీ ఇచ్చినట్లు మురళి పంతులు తెలిపారు. దీంతో వివాదం సద్దుమణిగింది. ప్రజలకు ఇబ్బందిగా మారిన గుంత ను ఇకనైనా త్వరగా పూడ్చి రహదారికి మరమ్మతులు చేపట్టి ప్రమాదాలను నివారించాలని స్థానికులు కోరుతున్నారు.

# రాహుల్ గాంధీ సభను సక్సెస్ చేసినందుకే నాపై బిఆర్ఎస్ కుట్ర

**ఉమ్మడి మెదక్ బ్యూరో, ఆగస్టు 10, అఖండదీపం:**

2017లో సంగారెడ్డిలో రాహుల్ గాంధీ సభ విజయవంతం కావడంతో రాజకీయంగా తనను దెబ్బతీసేందుకు హరీష్ రావు కుట్రలు చేశారని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి ఆరోపించారు. సంగారెడ్డిలో సోమవారం నిర్వహించిన కాంగ్రెస్ బీఎల్ఏల సమావేశంలో ఆయన పలు కీలక వ్యాఖ్యలు చేశారు. 2013లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో సంగారెడ్డికి మెడికల్ కాలేజీ ఏర్పాటు కోసం అప్పటి ముఖ్యమంత్రి కిరణ్‌కుమార్‌రెడ్డి ప్రతిపాదనలు పంపించారని జగ్గారెడ్డి తెలిపారు. అనంతరం ఆ కాలేజీని అప్పటి మంత్రి హరీశ్‌రావు సిద్దిపేటకు తరలించారని ఆరోపించారు. సంగారెడ్డికి మెడికల్ కాలేజీ కోసం తాను మూడేళ్లపాటు పోరాటం చేశానని, ఆ ఉద్యమాన్ని అడ్డుకునేందుకు తనపై పోలీసులతో కేసులు పెట్టించే ప్రయత్నాలు జరిగాయని చెప్పారు. 2017లో సంగారెడ్డిలో రాహుల్‌గాంధీ సభ నిర్వహించాలని అప్పటి టీపీసీసీ అధ్యక్షుడు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తనను కోరారని తెలిపారు. కాంగ్రెస్ నుంచి వలసలను అడ్డుకునేందుకు భారీ సభ నిర్వహించాలని నిర్ణయించి, సుమారు మూడు లక్షల మందితో సభను నిర్వహించామని చెప్పారు. ఇందుకోసం రూ.6.5 కోట్ల అప్పు తీసుకున్నామని, సభ విజయవంతం కావడంతో తనపై రాజకీయ కక్ష మొదలైందని జగ్గారెడ్డి ఆరోపించారు. తనపై అక్రమాస్తులు, భూ వ్యవహారాలకు సంబంధించిన ఆరోపణలపై అప్పటి సిటీ పోలీసు కమిషనర్ మహేందర్ రెడ్డితో పాటు విజిలెన్స్ విభాగానికి చెందిన ఒక ఐపీఎస్, నలుగురు డీఎస్పీలు విచారణ జరిపారని, అయితే తన వద్ద అక్రమ ఆస్తులు లేవని విచారణలో తేలిందని చెప్పారు. పటాన్‌చెరులో భూ వ్యవహారాలపై కూడా విచారణ జరిపించారని, ఆ ప్రయత్నాలు కూడా విఫలమయ్యాయని పేర్కొన్నారు. తనపై 40 పిటిషన్లు వేయించి పీడీ యాక్ట్ కింద జైలుకు పంపాలని ప్రయత్నాలు జరిగాయని జగ్గారెడ్డి ఆరోపించారు. తనకు అప్పులు ఇచ్చిన వారితో ఫిర్యాదులు చేయించేందుకు బీఆర్ఎస్ నాయకులు ప్రయత్నించారని చెప్పారు. అయితే వారు ఫిర్యాదు చేసేందుకు నిరాకరించడంతో ఆ ప్రయత్నం విఫలమైందన్నారు. తనపై ఎలాగైనా పీడీ యాక్ట్ పెట్టాలని అప్పటి హోంమంత్రి మహమూద్ అలీ వద్ద సమావేశం నిర్వహించారని, పోలీసులు కూడా తనపై కేసులు పెట్టడం సాధ్యం కాదని చెప్పడంతో చివరకు పాస్‌పోర్ట్ కేసులో అరెస్టు చేసి జైలుకు పంపారని పేర్కొన్నారు. "నేను ఎన్ని కష్టాలు పడ్డానో నాకు మాత్రమే తెలుసు. రివెంజ్ పాలిటిక్స్ నేను చేయను. ఇప్పటికీ హరీశ్‌రావును నేను నిందించడం లేదు. ఆయన తన వ్యూహంలో భాగంగా పని చేశారు" అని జగ్గారెడ్డి వ్యాఖ్యానించారు. తనపై జరిగిన పరిణామాల గురించి రాహుల్‌గాంధీకి పూర్తిగా తెలియకపోవచ్చని, అయితే సంగారెడ్డి ప్రజలకు వాస్తవాలు తెలియాలనే ఉద్దేశంతోనే ఈ విషయాలను చెబుతున్నానని జగ్గారెడ్డి అన్నారు.

# సీఎం పర్యటనకు ముమ్మర ఏర్పాట్లు

- 15న సంగారెడ్డిలో నూతన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ
- హెలిప్యాడ్, సభాస్థలిని పరిశీలించిన జగ్గారెడ్డి, కలెక్టర్, ఎస్పీ
- సుమారు 50 వేల మంది జనసమీకరణతో బహిరంగ సభ
- విజయవంతంగా నిర్వహించేందుకు సన్నాహాలు

**సంగారెడ్డి, సిరి న్యూస్:**



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంగారెడ్డికి 15వ తేదీన రానున్నారు. నూతన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంగారెడ్డిలో అధికారికంగా ప్రారంభించనున్నారు. సీఎం పర్యటన నేపథ్యంలో పట్టణంలోని తారా ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో ఏర్పాటు చేస్తున్న హెలిప్యాడ్‌ను, అంబేద్కర్ స్టేడియంలోని బహిరంగ సభ స్థలిని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి, జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులకు, నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి మీడియాతో మాట్లాడుతూ, గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ప్రజలకు అరకొరగా మాత్రమే రేషన్ కార్డు అందాయని విమర్శించారు. ప్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వా అర్హులైన ప్రతి ఒక్కరికీ న్యాయం చేయాల సంకల్పంతో రాష్ట్రవ్యాప్తంగా కోటి 5 లక్ష మందికి నూతన స్మార్ట్ రేషన్ కార్డుల అందించబోతున్నామని తెలిపారు. పౌర రఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రె సీఎం రేవంత్ రెడ్డి తీసుకున్న ఈ నిర్ణయ పట్ల హర్షం వ్యక్తం చేస్తూ.. కాంగ్రె ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి పని స్తుందని స్పష్టం చేశారు. ఇది ప్రభు కార్యక్రమం అయినప్పటికీ, కాంగ్రెస్ పా తరఫున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంగారెడ్డి గడ్డపై ఘన స్వాగతం పలు తామని జగ్గారెడ్డి తెలిపారు. సుమారు 5 వేల మంది జనసమీకరణతో ఈ బహిరం సభను అత్యంత ప్రతిష్ఠాత్మకంగా, విజ వంతంగా నిర్వహించేందుకు ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు.

# ప్రజా సమస్యలపై కాంగ్రెస్ పర్యటన..

- శ్రీపతినగర్‌లో సమస్యలపై కాంగ్రెస్ ఫోకస్..
- రోడ్లు, డ్రైనేజీ పనులకు త్వరలో శ్రీకారం..
- విద్యుత్ స్తంభాలు, వీధిదీపాలపై చర్యలు.

**మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఆగస్టు 10 (సిరి పత్రిక)**



మందమర్రి పట్టణం శ్రీపతినగర్ 15వ వార్డులో నెలకొన్న ప్రజా సమస్యల పరిష్కారంపై కాంగ్రెస్ నాయకులు దృష్టి సారించారు. మిగిలి ఉన్న విద్యుత్ స్తంభాలు, వీధి దీపాలు, మురుగుకాలువల సమస్యలను పరిశీలించి త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీ కుంటామని తెలిపారు. మంచిర్యాల జిల్లా ఎస్సీ సె చైర్మన్ పైడిమల్ల నర్సింగ్, మందమర్రి పట్టణ అధ్యక్షు మంద తిరుమలరెడ్డి శ్రీపతినగర్‌లో పర్యటించి స్థానికు సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతర సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టాలని కోరారు. మంత్రి వివే వెంకటస్వామి ఆధ్వర్యంలో మంజూరైన సీసీ రోడ్లు, సీ డ్రైన్లు, మురుగునీటి కాలువల పనులను త్వరలో ప్రారం స్తామని ప్రజలకు వివరించారు. మిగిలిన విద్యు స్తంభాలు, వీధి దీపాల సమస్యలను కూడా పరిష్కరి చేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

ఈ పర్యటనలో కాంగ్రెస్ నాయకులు నగునూరి రా సోమయ్య, బండి రమేష్ పాల్గొన్నారు.

# పోలీస్ ఉద్యోగార్థులకు ఉచిత శిక్షణ..ప్రేమ్ సాగర్ గిఫ్ట్.





- మంచిర్యాలలో పోలీస్ ఉద్యోగార్థులకు ఉచిత శిక్షణ..
- పుస్తకాలు.. భోజనం కూడా ఉచితం..
- విద్యార్థులకు ఉచిత భోజన పథకం..
- కాంగ్రెస్‌లో చీలిక ప్రచారం అవాస్తవం..

**మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఆగస్టు 10 (సిరి న్యూస్)**

పోలీస్ ఉద్యోగాలకు సిద్ధమవుతున్న మంచిర్యాల జిల్లా నిరుద్యోగ యువతకు ఉచిత శిక్షణతో పాటు పుస్తకాలు, అల్పాహారం, మధ్యాహ్న భోజనం అందించనున్నట్లు ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు ప్రకటించారు. మంచిర్యాల ఎమ్మెల్యే నివాసంలో మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో మాజీ డీసీసీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖతో కలిసి ఆయన పాల్గొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 7,437 పోలీస్ ఉద్యోగాలకు నోటిఫికేషన్ విడుదల చేశారని, అభ్యర్థులు ఈ నెల 16లోపు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఆగస్టు 20 నుంచి వెంకటేశ్వర్లు థియేటర్ చౌరస్తా సమీపంలోని టీటీడీ మండపంలో కొక్కిరాల రఘుపతి రావు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రెండు నెలల పాటు ఉచిత శిక్షణ నిర్వహిస్తామని తెలిపారు. మంచిర్యాల కాలేజీ రోడ్డులోని పాత వ్యవసాయ మార్కెట్ యార్డులో హరే కృష్ణ మూవ్‌మెంట్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కేంద్ర వంటశాల నిర్మాణం వేగంగా జరుగుతోందన్నారు. ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కళాశాలల విద్యార్థులకు అల్పాహారం, మధ్యాహ్న భోజనం అందిస్తామని, దసరా తర్వాత చెన్నూర్‌లోనూ అమలు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమానికి సహకరిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కకు కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ కార్పొరేటర్లు పార్టీని వీడతారన్న ప్రచారం అవాస్తవమని, బీఆర్ఎస్, బీజేపీ నాయకుల తప్పు ప్రచారాన్ని ప్రజలు నమ్మరని ప్రేమ్ సాగ రావు అన్నారు. రేపటి నుంచి మంచిర్యా మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో తాగునీ సరఫరా ప్రారంభమవుతుందని తెలిపార కార్యక్రమంలో టీపీసీసీ ఉపాధ్యక్షులు చి సత్యనారాయణ, మేయర్ ధర్ని మధుక డిప్యూటీ మేయర్ సల్ల రమ్య-మహే మార్కెట్ కమిటీ చైర్మన్ రామగిరి బానే బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పూదరి తిరుప మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు పెంట రజి పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు గజ్జ హేమలత, కార్పొరేటర్లు, కాంగ్రె నాయకులు, మహిళా నాయకురాళ్ల యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా మంత్రి జూపల్లి కృష్ణారావు పుట్టినరోజు వేడుకలు

## కాంగ్రెస్ పార్టీ శ్రేణుల ఆధ్వర్యంలో పుట్టినరోజు సెలబ్రేషన్స్

**ఆసిఫాబాద్ ప్రతినిధి, ఆగష్టు 10:**

కుమురంభీం అసిఫాబాద్ జిల్లా రెబ్బెన మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణుల ఆధ్వర్యంలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇంచార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు పుట్టినరోజు వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. పార్టీ ఆధ్వర్యంలో ఇంచార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు పుట్టినరోజు సంధర్భంగా కాంగ్రెస్ నాయకులు కేక్ కట్ చేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. మంత్రి జూపల్లి ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని, ప్రజలకు మరిన్ని సేవలను అందించేందుకు ఆయనకు ఆయురారోగ్యాలు ప్రసాదించాలని భగవంతుని కోరుకున్నారు. ఈ వేడుకలలో ఆర్టీఏ మెంబర్ లావుడ్య రమేష్, మండల సర్పంచ్ల సంఘం అధ్యక్షులు వెంకటేశం చారి, మాజీ జడ్పీటీసీ సభ్యులు దుర్గం సోమయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, గౌడ సంఘం జిల్లా అధ్యక్షులు మోడెం సుదర్శన గౌడ్, జిల్లా కార్యదర్శి దుర్గం దేవాజీ, నాయకులు వెంకట్ రెడ్డి, మేడి భీమేశ్, టౌన్ అధ్యక్షులు వనమాల మురళీ, కో ఆప్షన్ సభ్యులు జహురొద్దీన్, నాయకులు గుంపుల విమలేష్, పల్లె రాజేశ్వర్ రావు, సంజీవ్ జైస్వాల్, యువ నాయకులు






పుదారి హరీష్, యూత్ అధ్యక్షులు పుదారి సాయి, సోనాలే సంతోష్ బాబు, వడ్లూరి తిరుపతి, జూపాక అనిల్, దుర్గం సురేష్ పాల్గొన్నారు.

# అలా ప్రకృతిలో ఒడిలో...
# ఓ వీకెండ్

కొందరికి సమ్మర్ టూర్లంటే ఇష్టం. మరికొందరికి మాన్‌సూన్ టూర్లంటే ఇష్టం ఉంటుంది. కానీ, టైం మాత్రం ఉండదు. అందుకే చాలామంది వీకెండ్ టూర్లు ప్లాన్ చేస్తుంటారు. అందుకోసం దగ్గరగా ఉండే ప్రదేశాలను ఎంచుకుంటారు. ఆ లిస్ట్‌లో ఈ జలపాతాలు కూడా ఉన్నాయి. అవేంటో ఒకసారి చూసేయండి.




**మల్లెల తీర్థం**

శ్రీశైలానికి 58 కిమీల దూరంలోని నల్లమల్ల అడవుల్లో ఉంది మల్లెల తీర్థం జలపాతం. ఇది హైదరాబాద్‌కు 170 కిమీల దూరంలో ఉంది. ఈ జలపాతంలో స్నానాలు చేయాలంటే దాదాపు 250 మెట్లు దిగి కిందికి వెళ్లాలి. వర్షా కాలంలో ఈ ప్రాంతం చాలా ఆహ్లాదకరంగా ఉంటుంది. అయితే, నీటిలో దిగడం ప్రమాదకరం!




**కవ్వాల్ వైల్డ్ లైఫ్ సాంక్చురీ**

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ప్రకృతి రమణీయత గల ఎన్నో పర్యాటక ప్రదేశాలు ఉన్నాయి. కుంతల రాజ్యం నాటి కుంటాల జలపాతం, బోథ్ పొచ్చెర జలపాతం, కవ్వాల్ వైల్డ్ లైఫ్ సాంక్చురీ జంగల్ సఫారీ, బాసర సరస్వతి దేవాలయం, శ్రీరాం సాగర్ ప్రాజెక్ట్, నిర్మల్ కొయ్యబొమ్మలు మొదలైనవి ఎన్నో చూడవచ్చు. హైదరాబాద్ నుంచి సుమారు 250 కిలోమీటర్ల పరిధిలో ఈ పర్యాటక ప్రదేశాలున్నాయి. ఇక్కడికి చేరుకోడానికి ప్రసిద్ధ నేషనల్ హైవే 44తో విశాలమైన రోడ్డు కనెక్టివిటీ ఉంది.




**ఎత్తిపోతల జలపాతం**

ఇది నగరానికి 173 కిమీల దూరంలో ఉంది. నాగార్జున సాగర్ నుంచి 14 కిమీలు ప్రయాణిస్తే ఎత్తిపోతల వస్తుంది. కృష్ణానది ఉపనది అయిన చంద్రవంక నది 70 అడుగుల ఎత్తు నుంచి దూకుతూ ఆశ్చర్యంలో ముంచెత్తుతుంది. వర్షకాలంలో ఈ జలపాతం చాలా వేగంగా ప్రవహిస్తుంది. ఇక్కడ స్నానాలు చేయడం ప్రమాదకరం.




**భీముని పాదం జలపాతం**

హైదరాబాద్‌కు 200 కిమీల దూరంలో వరంగల్ జిల్లాలోని గూడూరు మండలం.. సీతానాగారం సమీపంలో ఈ జలపాతం ఉంది. వరంగల్ నుంచి 51 కిమీల దూరంలో ఉన్న ఈ జలపాతం ఆహ్లాదకరంగా, ఆకర్షనీయంగా ఉంటుంది. ఇక్కడ అన్ని కాలాల్లో నీరు ఉంటుంది.



# రెండింటికీ ఒకటే సొల్యూషన్



రోజ్ వాటర్ అంటే గులాబీ రేకుల నుంచి తయారయ్యే నీరు. ఈ వాటర్‌ని సౌందర్యసాధనంగా వాడతారు. ఇప్పటికే చాలామంది రోజ్ వాటర్ చర్మానికి వాడుతూనే ఉండొచ్చు. అయితే, దీనివల్ల జుట్టుకు కూడా చాలా మేలు జరుగుతుందని తెలుసా! అవును.. రోజ్ వాటర్‌తో చర్మానికే కాదు.. జుట్టు సమస్యలకు కూడా చెక్ పెట్టేస్తుంది. అదెలాగో తెలుసుకుందాం.

**చర్మానికి :**

రోజ్ వాటర్ నేచురల్ హైడ్రేటర్‌గా పనిచేస్తుంది. ఇది చర్మం పొరల లోతుల్లోకి వెళ్లి, కాంతివంతంగా చేస్తుంది. అంతేకాదు.. ఇందులో యాంటీ ఇన్ ఫ్లమేటరీ ప్రాపర్టీలు కూడా ఉన్నాయి. అవి చర్మం మీద దురద, దద్దుర్లు, మచ్చలు, డెర్మటైటిస్, ఎగ్జిమా వంటివాటిపై ఎఫెక్టివ్‌గా పనిచేస్తుంది. అలాగే రోజ్ వాటర్లో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు స్కిన్ సెల్స్ డ్యామేజ్ కాకుండా సంరక్షిస్తుంది. వయసు పెరిగిన ఆనవాళ్లను తెలియకుండా చేస్తుంది. ముడతలు కనపడకుండా చేస్తుంది. ఇవే కాకుండా.. రోజ్ వాటర్ పీహెచ్ స్థాయిలను కంట్రోల్ చేయడంలో సాయంచేస్తుంది. దాంతో ఆయిల్ ఎక్కువగా ఉత్పత్తి కాకుండా కంట్రోల్ చేస్తుంది. ఇందులో ఉండే యాంటీ బ్యాక్టీరియల్ ప్రాపర్టీస్ గాయాలను మాన్పేందుకు తోడ్పడుతుంది. ఎఫెక్ట్ అయిన ప్రాంతంలో ఇన్ ఫెక్షన్ కాకుండా శుభ్రంగా ఉంచుతుంది.

**ఎలా వాడాలంటే..**

చర్మానికి రోజ్ వాటర్‌ని టోనర్‌లా వాడాలి. ఎక్కడైతే అప్లయ్ చేయాలనుకుంటున్నారో ఆ ప్రాంతాన్ని ముందుగా శుభ్రం చేయాలి. తర్వాత కాటన్ పాడ్ తో అప్లయ్ చేయాలి. అలాగే దీన్ని మేకప్ రిమూవర్‌గా కూడా వాడొచ్చు. అందుకోసం కొబ్బరి నూనెలో రోజ్ వాటర్ వేసి కలపాలి. దాంతో ఎఫెక్టివ్ మేకప్ రిమూవర్‌గా పనిచేస్తుంది. అంతేకాదు.. స్ప్రేలా కూడా వాడొచ్చు. రోజ్ వాటర్‌ని స్ప్రే బాటిల్‌లో పోసి ముఖంపై స్ప్రే చేయాలి. దీంతో మేకప్ చూడ్డానికి ఫ్రెష్‌గా కనిపిస్తుంది. ఇవేకాకుండా రోజ్ వాటర్‌ని తేనె, పెరుగు వంటివాటితో కలిపి ఫేస్ మాస్క్‌లా కూడా వాడొచ్చు. మచ్చలు పడతాయనిపిస్తే ఆ చోట రోజ్‌వాటర్‌ని నేరుగా అప్లయ్ చేయొచ్చు. ఇది వాడటం వల్ల మొటిమలు రావు.

**జుట్టుకి**

జుట్టుకి రోజ్ వాటర్ వాడితే మాయిశ్చరైజర్‌లా పనిచేస్తుంది. మృదువుగా, మెరిసేలా చేస్తుంది. చుండ్రుని తగ్గిస్తుంది. కుదుళ్లకు బలాన్నిస్తుంది. పుర్రె భాగంలో పీహెచ్ స్థాయిలను బ్యాలెన్స్ చేస్తుంది. దాంతో ఆయిల్ ప్రొడక్షన్ ఎక్కువ కాకుండా చేస్తుంది. నేచురల్ సెంట్‌లా కూడా పనిచేస్తుంది.

**ఇలా వాడాలి**

షాంపూ, కండిషనర్ వాడిన తర్వాత చివరిగా రోజ్ వాటర్ తో కడగాలి. పుర్రె భాగానికి రోజ్ వాటర్‌ని నేరుగా అప్లయ్ చేసి మర్దన చేయాలి. అలా చేస్తే చుండ్రు తగ్గుతుంది. జుట్టు పెరగడానికి ఉపయోగపడుతుంది. అలాగే రోజ్ వాటర్‌ని స్ప్రే బాటిల్‌లో పోసి రోజంతా హెయిర్ మిస్ట్‌గా వాడొచ్చు. రోజ్ వాటర్ కొన్ని చుక్కలు రెగ్యులర్‌గా వాడే కండిషనర్‌లో వేసుకుంటే మాయిశ్చరైజర్‌లా పనిచేస్తుంది. అంతేకాదు.. రోజ్ వాటర్‌ని గ్లిజరిన్‌తో కలిపి వాడితే, మాయిశ్చర్‌లా కనిపిస్తుంది. జుట్టు మెరిసేలా చేస్తుంది.



# బ్రేకప్ తర్వాత...

ఈ రోజుల్లో ప్రేమలో పడడం చాలా సహజం. కానీ, అన్ని ప్రేమలూ విజయవంతం కావు. కొన్ని మధ్యలోనే బ్రేక్ అవుతాయి. అయితే, బ్రేకప్ తర్వాత లైఫ్‌లో ఎలా ముందుకెళ్లాలో, మునుపటిలా లైఫ్‌ని ఎలా లీడ్ చేయాలో అర్థంకాక డైలమాలో ఉంటారు. కొందరు ఈ స్టేజీలోనే డిప్రెషన్‌కి కూడా గురవుతుంటారు. మరి దీనికి సొల్యూషన్ ఏంటి? బ్రేకప్ తర్వాత నార్మల్ లైఫ్ లీడ్ చేయాలంటే ఏం చేయాలి? ఈ ప్రశ్నలకు సమాధానాలు ఇవే.

1. బ్రేకప్ తర్వాత మాజీ ప్రేమికులతో కాంటాక్ట్ ఉండకూడదు. మెసేజ్, ఫోన్ కాల్, సోషల్ మీడియా ద్వారా గానీ.. ఎలాంటి కమ్యూనికేషన్ మెయింటెయిన్ చేయకూడదు. ఎందుకంటే.. ఏదో ఒకరకంగా ఇంటరాక్షన్ ఉంటే మీ మాజీ లవర్ పాతగాయాల్ని రేపడానికి ప్రయత్నిస్తారు. తిరిగి మిమ్మల్ని వాళ్ల లైఫ్‌లోకి రప్పించుకునేందుకు రకరకాలుగా ప్రయత్నిస్తారు. అదే కాంటాక్ట్ లేకుండా దూరంగా ఉంటే.. మనసుకు తగిలిన పాతగాయాలు త్వరగా మానిపోతాయి. అప్పుడు మీ మీద మీరు ఫోకస్ చేయగలుగుతారు. కొత్త లైఫ్ స్టార్ట్ చేస్తారు.

2. మాజీ లవర్‌కి సంబంధించిన వస్తువులు ఏమైనా ఉంటే వాటిని తీసి పారేయాలి. అది మీకు కష్టంగా, సవాలుగా అనిపించొచ్చు. కానీ అలా చేసి తీరాలి. అప్పుడు మీ చుట్టు కొత్త వాతావరణం ఏర్పడుతుంది. ఈ పని చేసేందుకు మీరు బాగా నమ్మే వాళ్ల సాయం తీసుకోండి. వాళ్లు మీకు ఎమోషనల్‌గా కూడ సపోర్ట్ చేస్తారు.

3. బ్రేకప్ వల్ల మిమ్మల్ని మీరు అర్థం చేసుకునే అవకాశం దొరుకుతుంది. పర్సనల్ గ్రోత్‌కి ఆస్కారం ఉంటుంది. ఏం జరిగింది? అనేది మీ అనుభవాల ద్వారా లోతుగా తెలుసుకునే ప్రయత్నం చేయగలుగుతారు. ఈ రిలేషన్ షిప్ నుంచి నేను ఏం నేర్చుకున్నా? అని ప్రశ్నించుకునే సమయం ఇది. మీ భావాలను, ఆలోచనలను ఒక పేపర్ మీద పెట్టండి.

4. బ్రేకప్ తర్వాత సపోర్ట్ సిస్టమ్ అనేది లేకపోతే చాలా కృంగిపోతారు. మీ స్నేహితులు, కుటుంబ సభ్యులతో కలిసి మాట్లాడండి. మిమ్మల్ని ప్రేమించేవారితో టైం స్పెండ్ చేయండి. మీకు నచ్చే యాక్టివిటీలు చేయండి. మీ ఫీలింగ్స్ ఇతరులతో షేర్ చేసుకోండి. బాధలో ఉన్నప్పుడు ఒంటరిగా అస్సలు ఉండకండి.

5. ఎమోషన్స్‌ని అణచుకోకండి. మీ భావోద్వేగాలను మీరు ఫీల్ అవ్వండి. ఏడవాలనిపిస్తే ఏడ్చేయండి. అది కోలుకోవడానికి బాగా ఉపయోగపడుతుంది. మీ కోపం, బాధ అన్నీ అందులో వెళ్లిపోతాయి. ఫీలింగ్స్ బయటపెట్టడానికి సిగ్గపడకండి.

బ్రేకప్ నుంచి కోలుకోవడం అంత ఈజీ అయితే కాదు. కానీ, ఈ చిట్కాలు పాటిస్తే మంచి రిజల్ట్ కచ్చితంగా చూస్తారు. ఒకటి మాత్రం గుర్తుపెట్టుకోవాలి. గాయం మానాలంటే.. కొంత సమయం పడుతుంది.

The imprint line should be printed legibly as Printed by Published by BADHE JAYASHREE on behalf of BADHE JAYASHREE, printed at and published at PLOT NO. 104, KAPIL KAUSALYA APARTMENT, SHILPA CERENY COUNTY VENCHER, POTHIREDDYPALLY, editor BADHE JAYASHREE.

www.siridaily.com
RNI TG TEL/ 26/A0381

# సిరి

People's Voice వార్తపత్రిక

మంగళవారం
ఆగస్టు-11-2026

సంపుటి (Volume) : 2
సంచిక (Issue) 211

MEDAK, SANGAREDDY, SIDDIPET

పేజీలు : 4



## తిరంగా యాత్రను విజయవంతం చేయండి

### బిజెపి రాష్ట్ర సీనియర్ నాయకుడు రాగి రాములు, విహెచ్ పి మాజీ జిల్లా అధ్యక్షుడు పబ్బ సత్యనారాయణ గుప్తా

రామాయంపేట, (సిరి న్యూస్) 500 అడుగుల భారీ జాతీయ జెండాతో నిర్వహించనున్న తిరంగా యాత్రను విజయవంతం చేయాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాగి రాములు, పార్టీ సీనియర్ నాయకుడు, మాజీ విశ్వ హిందూ పరిషత్ జిల్లా అధ్యక్షుడు పబ్బ సత్యనారాయణ గుప్తా, అవినాష్ రెడ్డి, దిలీప్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. మోదీ పిలుపు మేరకు రామాయంపేట పట్టణంలో మంగళవారం తిరంగా యాత్ర చేపట్టనున్నట్లు వారు తెలిపారు.

3





# నీలంపై నిర్లక్ష్యమేల!?

### మధు చేసిన పాపం ఏంటి.. బీసీగా పుట్టడమే ఆయన తప్పా?

### ఇంత ప్రజాదరణ ఉన్న నేతను విస్మరిస్తున్న అధిష్ఠానం

- బీసీలలో మంచి పట్టున్న నాయకుడిపై ఎందుకంత నిర్లక్ష్యం
- అగ్రకుల రాజకీయాల నడుమ అణగదొక్కబడుతున్న బడుగు నేత
- కాంగ్రెస్ పార్టీకి ఎంతో మైలేజ్ తెచ్చిన నీలం మధు
- ఈసారైనా పదవి కట్టబెట్టి రేవంత్ ప్రభుత్వం గౌరవించేనా?

### పటాన్‌చెరు గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరాలంటే మధు అవసరం తప్పనిసరి

సంగారెడ్డి జిల్లా రాజకీయాల్లో ముఖ్యంగా పటాన్‌చెరు నియోజకవర్గంలో బీసీ నాయకుడిగా అత్యంత ప్రజాదరణ పొందిన నీలం మధు ముదిరాజ్ విషయం లో కాంగ్రెస్ అధిష్టానం వ్యవహరిస్తున్న తీరు ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. అసలు నీలం మధు చేసిన తప్పేంటి? బీసీగా పుట్టడమే ఆయన చేసుకున్న నేరమా? అనే ప్రశ్నలు క్షేత్రస్థాయిలో గుప్పుమంటున్నాయి. నియోజకవర్గంలో ప్రజల మద్దతు, సొంత కేడర్, బహుజన వర్గాల్లో బలమైన పట్టు ఉన్నప్పటికీ ఆయనకు ఇప్పటివరకు ఒక్క పదవి కూడా దక్కకపోవడంపై కాంగ్రెస్ శ్రేణుల్లో తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతోంది.

- (ప్రత్యేక ప్రతినిధి-సిరిన్యూస్)

4



## ఘనంగా ఆదర్శ్ రెడ్డి జన్మదిన వేడుకలు



రామచంద్రపురం, ఆగస్టు 10 (సిరి న్యూస్): పటాన్‌చెరు నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జ్ వెన్నవరం ఆదర్శ్ రెడ్డి జన్మదిన వేడుకలను బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రామచంద్రాపురం మాజీ సర్పంచ్ రాజేశ్వర్ రెడ్డి, భారతి నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు, మహిళా సంఘాల ప్రతినిధులు, కాలనీ అధ్యక్షులు, యువ నాయకులు, కార్యకర్తలు కేక్ కట్ చేసి ఆదర్శ్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

3

## పీడీ యాక్ట్ పెట్టాలని హరీష్‌రావు కుట్ర పన్నారు!

- రివేంజ్ పాలిటిక్స్ నేను చేయను..!
- అది బీఆర్ఎస్ నేతలకే సాధ్యం
- టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి

సంగారెడ్డి, ఆగస్టు 10 (సిరిన్యూస్ : పగలు, ప్రతికారం తీర్చుకునే నాయకుడిని తాను కానని, తనకు అలాంటి రాజకీయాలు అవసరం లేదని..ఇలాంటి రాజకీయాలు బీఆర్ఎస్ నేతలకే చెల్లుతాయని, అందులో భాగంగానే తనపై పీడీ యాక్ట్ పెట్టించాలని మాజీ మంత్రి హరీష్‌రావు కుట్రలు పన్నారని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి ఘాటు వ్యాఖ్యలు చేశారు. సోమవారం సంగారెడ్డిలో బీఎల్ఏల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. 2014 లో నేను ఓడిపోయిన తర్వాత రాజకీయంగా హరీష్ రావు, బీఆర్ఎస్ నాయకులు నాపై కుట్రలు చేశారన్నారు.



2

# పీడీ యాక్ట్ పెట్టాలని హరీష్‌రావు కుట్ర పన్నారు!

- **రివేంజ్ పాలిటిక్స్ నేను చేయను..!**
- **అది బీఆర్ఎస్ నేతలకే సాధ్యం**
- **టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి**

సంగారెడ్డి, ఆగస్టు 10 (సిరిన్యూస్ : పగలు, ప్రతికారం తీర్చుకునే నాయకుడిని తాను కానని, తనకు అలాంటి రాజకీయాలు అవసరం లేదని..ఇలాంటి రాజకీయాలు బీఆర్ఎస్ నేతలకే చెల్లుతాయని, అందులో భాగంగానే తనపై పీడీ యాక్ట్ పెట్టించాలని మాజీ మంత్రి హరీష్‌రావు కుట్రలు పన్నారని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి ఘాటు వ్యాఖ్యలు చేశారు. సోమవారం సంగారెడ్డిలో బీఎల్ఏల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. 2014 లో నేను ఓడిపోయిన తర్వాత రాజకీయంగా హరీష్ రావు, బీఆర్ఎస్ నాయకులు నాపై కుట్రలు చేశారన్నారు. సంగారెడ్డి మంజూరైన మెడికల్ కాలేజీని హరీష్ రావు సిద్దిపేటకు తరలించాలని కుట్రలు పన్నారని విమర్శించారు. 2013లో ఉమ్మడి రాష్ట్రంలో సంగారెడ్డికి మెడికల్ కాలేజీ కోసం అప్పటి సీఎం కిరణ్ కుమార్ రెడ్డికి ప్రతిపాదనలు పంపారని, ఆ తర్వాత ఈ కాలేజీని సిద్దిపేటకి హరీష్ రావు తీసుకెళ్తే స్థానికి ఎమ్మెల్యే అడ్డుకోలేదన్నారు. అప్పుడు మూడేళ్లపాటు సంగారెడ్డికి మెడికల్ కాలేజీ కోసం పోరాటం చేశానని, ఉద్యమాన్ని అడ్డుకోవాలని పోలీసులతో నాపై కేసులు పెట్టించే కుట్రలు జరిగాయని తెలిపారు. 2015లో సంగారెడ్డిలో రాహుల్ గాంధీ సభ పెట్టాలని అప్పటి పీసీసీ చీఫ్ ఉత్తమ్ కుమార్ రెడ్డి అడిగారని, 3 లక్షల మందితో సంగారెడ్డిలో రాహుల్ గాంధీ సభ పెట్టాలని ప్లాన్ చేశామన్నారు. ఆరున్నర కోట్ల రూపాయల అప్పు తెచ్చి రాహుల్ సభ పెట్టి సక్సెస్ చేస్తే బీఆర్ఎస్ నాయకులకు మింగుడు పడలేదన్నారు. హరీష్ రావుని నేను టార్గెట్ చేయట్లేదని, నిందించడం లేదని.. ఆయన వ్యూహంలో ఆయనే కరెక్ట్ అని అన్నారు. అప్పటి సిటీ కమిషనర్ మహేందర్ రెడ్డి, ముగ్గురు విజిలెన్స్ ఐపీఎస్ అధికారులు, నలుగురు డీఎస్పీలతో జగ్గారెడ్డి ఏమైనా ఇల్లిగల్ పనులు చేశాడా అని విచారణ ప్రారంభించారని గుర్తు చేశారు. పోలీసులు పూర్తి విచారణ చేసి జగ్గారెడ్డి దగ్గర ఆస్తులు, ఇండ్లు లేవని నివేదిక ఇచ్చినట్లు చెప్పారు. రాహుల్ గాంధీ సభ సంగారెడ్డిలో నేను పెట్టాననే కోపంతో హరీష్ రావు తనపై పగ పెంచుకున్నాడని, పటాన్ చెరులో ఏమైనా భూ దందా చేశానేమోనని ఎంక్వైరీ చేసినట్లు జగ్గారెడ్డి తెలిపారు. నాకు అప్పులు ఇచ్చిన ఓ 10 మందిని సెలెక్ట్ చేసుకుని వారి ఇంటికి వెళ్లి జగ్గారెడ్డి డబ్బులు ఇవ్వడం లేదని కంప్లైంట్ ఇవ్వాలని వారిపై బీఆర్ఎస్ నేతలు ఒత్తిడి తెచ్చారని ఆరోపించారు. 40 పిటిషన్లు జగ్గారెడ్డిపై వస్తే పీడీ యాక్ట్ పెడుదామని హరీష్ రావు, సంగారెడ్డి ఎమ్మెల్యే, పోలీసులు కుట్ర పన్నారని చెప్పారు. తనపై ఎలాగైనా పిడి యాక్ట్ పెట్టాలని అప్పటి హోంమంత్రి మహమూద్ అలీ వద్ద పెద్ద సమావేశం పెట్టుకున్నారని, అయితే పోలీసులు సాధ్యం కాదని తేల్చడంతో చివరికి పాస్ పోర్ట్ కేసులో నన్ను ఇరికించి అరెస్ట్ చేసి జైలుకు పంపారన్నారు. ఈ విషయం సంగారెడ్డి ప్రజలకు తెలియాలని చెబుతున్నానని, నా ఆట పాట మాత్రమే చూశారు..నేను ఎన్ని కష్టాలు పడ్డానో నాకు మాత్రమే తెలుసని ఆవేదన వ్యక్తం చేశారు. తాను మాత్రం రివేంజ్ రాజకీయాలు చేసే వ్యక్తిని మాత్రం కాదన్నారు.





# మన్నె సంఘం బోనాల ఉత్సవాలు

- **హాజరైన చింత సాయినాథ్**
- **ఐబీ నుంచి అస్తబల్ వరకు డప్పు చప్పుళ్లు.. బోనాల ఊరేగింపు**
- **అమ్మవారికి ప్రత్యేక పూజలు.. వేడుకల్లో సందడి చేసిన ఎమ్మెల్యే తనయుడు**
- **ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్ష**

**సంగారెడ్డి, సిరి న్యూస్:** సంగారెడ్డి పట్టణంలో మన్నె సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బోనాల ఉత్సవాలు సోమవారం అత్యంత ఘనంగా, కోలాహలంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ గారి తనయుడు చింత సాయినాథ్ గారు ముఖ్య అతిథిగా హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఐబీ నుంచి అస్తబల్ వరకు బోనాల ఊరేగింపు వైభవంగా కొనసాగింది. ఈ ఊరేగింపులో మహిళలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారికి బోనాలు సమర్పించారు. డప్పు చప్పుళ్లు, శివశక్తుల నృత్యాలతో పట్టణంలో పండుగ వాతావరణం నెలకొంది. ఈ వేడుకల్లో చింత సాయినాథ్ చిందులు వేస్తూ యువతతో కలిసి సందడి చేశారు. ఈ సందర్భంగా చింత సాయినాథ్ మాట్లాడుతూ, బోనాల పండుగ మన తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు సజీవ ప్రతీకగా నిలుస్తుందని తెలిపారు. ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని తాను అమ్మవారిని ప్రార్థించినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ కొత్తపల్లి శ్రీకాంత్ నాని, నారాయణ, వెంకటేశం, మన్నె సంఘం నాయకులు, మహిళలు, భక్తులు, స్థానికులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి ఐక్యంగా కృషి చేయాలి

- **పటాన్‌చెరులో నేడు టీయూడబ్ల్యూజే-ఐజేయూ సమావేశం**
- **సంగారెడ్డి జిల్లా జాయింట్ సెక్రటరీ శ్రీనివాస్‌రెడ్డి**


పటాన్‌చెరు, ఆగస్టు 10 (సిరి న్యూస్): జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి ఐక్యంగా కృషి చేయాలని టీయూడబ్ల్యూజే-ఐజేయూ సంగారెడ్డి జిల్లా



జాయింట్ సెక్రటరీ కె. శ్రీనివాస్ రెడ్డి అన్నారు. టీయూడబ్ల్యూజే-ఐజేయూ ఆధ్వర్యంలో పటాన్‌చెరు నియోజకవర్గ సమావేశం ఆగస్టు 11న ఉదయం 11 గంటలకు రామచంద్రాపురంలోని లక్ష్మీ గార్డెన్‌లో నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గ స్థాయిలో సంఘాన్ని మరింత బలోపేతం చేయడంతో పాటు జర్నలిస్టుల సమస్యలపై సమావేశంలో చర్చించి, వాటి పరిష్కారానికి కార్యాచరణ రూపొందించనున్నట్లు చెప్పారు. పటాన్‌చెరు నియోజకవర్గానికి టీయూడబ్ల్యూజే-ఐజేయూ కార్యవర్గాన్ని ఎన్నుకోనున్నట్లు తెలిపారు. సమావేశానికి టీయూడబ్ల్యూజే-ఐజేయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం.ఏ.కె. ఫైజల్ ముఖ్య అతిథిగా హాజరుకానున్నారని తెలిపారు. సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు బండారు యాదగిరి, రాష్ట్ర కమిటీ కార్యవర్గ సభ్యులు అబ్దుల్ బాసిద్, జిల్లా ప్రధాన కార్యదర్శి రుమాండ్ల అనిల్ కుమార్, జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనాథ్, ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు ఆసిఫ్, జనరల్ సెక్రటరీ చెన్న బసవేశ్వర్ తదితరులు పాల్గొంటారని పేర్కొన్నారు పటాన్‌చెరు నియోజకవర్గ పరిధిలోని జర్నలిస్టు మిత్రులందరూ పెద్ద సంఖ్యలో హాజరై సమావేశాన్ని విజయవంతం చేయాలని శ్రీనివాస్ రెడ్డి కోరారు.







# ఘనంగా ఆదర్శ్ రెడ్డి జన్మదిన వేడుకలు

రామచంద్రపురం, ఆగస్టు 10 (సిరి న్యూస్): పటాన్‌చెరు నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జ్ వెన్నవరం ఆదర్శ్ రెడ్డి జన్మదిన వేడుకలను బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రామచంద్రాపురం మాజీ సర్పంచ్ రాజేశ్వర్ రెడ్డి, భారతి నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు, మహిళా సంఘాల ప్రతినిధులు, కాలనీ అధ్యక్షులు, యువ నాయకులు, కార్యకర్తలు కేక్ కట్ చేసి ఆదర్శ్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ భారతి నగర్ డివిజన్‌ను ఆదర్శ్ రెడ్డి దంపతులు అభివృద్ధి బాటలో నడిపించడంతో పాటు పటాన్‌చెరు నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తున్నారని కొనియాడారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారని తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు చేపట్టి ప్రజలకు మరింత సేవ చేయాలని ఆకాంక్షించారు. అనంతరం ఇస్నాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని చిట్కుల్ గ్రామంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, ఉద్యమకారుడు సంపత్ ఆధ్వర్యంలో ఆదర్శ్ రెడ్డి జన్మదినం సందర్భంగా జీహెచ్ఎంసీ కార్మికులకు సింధు ఆదర్శ్ రెడ్డి గొడుగులు పంపిణీ చేశారు. కార్మికుల సేవలను అభినందిస్తూ వారి సంక్షేమానికి అండగా ఉంటామని తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ అనుబంధ విభాగాల అధ్యక్షులు, మహిళా నాయకులు, కాలనీ అధ్యక్షులు, యువ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మృతిచెందిన బీఆర్ఎస్ కార్యకర్త తల్లికి పద్మాదేవేందర్‌రెడ్డి నివాళి




**రామాయంపేట, ఆగష్టు 10 (సిరి న్యూస్)** బీఆర్ఎస్ కార్యకర్త కుటుంబానికి అండగా ఉంటామని మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మాదేవేందర్‌రెడ్డి అన్నారు. రామాయంపేట మండలం కాట్రియాల గ్రామానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త కొత్త సుధాకర్‌రెడ్డి తల్లి కొత్త శ్యామల ఆదివారం మృతిచెందారు. ఈ విషయం తెలుసుకున్న పద్మాదేవేందర్‌రెడ్డి సోమవారం కాట్రియాల గ్రామంలోని సుధాకర్‌రెడ్డి నివాసానికి వెళ్లి శ్యామల చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి, వారిని ఓదార్చారు. శ్యామల మృతి పట్ల తీవ్ర సంతాపం వ్యక్తం చేస్తూ, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. దుఃఖ సమయంలో ధైర్యంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాట్రియాల ఉపసర్పంచ్ బాబు నాయక్, మాజీ సర్పంచ్ శ్యామ్, శ్యామ్‌రెడ్డి, నాయకులు సాయిరెడ్డి, మైసగౌడ్, బోయిని శ్యామ్, సత్యపాల్, శ్రీకాంత్ సాగర్, బసవయ్య, వార్డు సభ్యుడు మల్లారెడ్డి, గడిల ప్రమోద్‌తో పాటు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# తిరంగా యాత్రను విజయవంతం చేయండి

## బిజెపి రాష్ట్ర సీనియర్ నాయకుడు రాగి రాములు, విహెచ్‌పి మాజీ జిల్లా అధ్యక్షుడు పబ్బ సత్యనారాయణ గుప్తా

రామాయంపేట, ఆగస్టు,11 (సిరి న్యూస్) 500 అడుగుల భారీ జాతీయ జెండాతో నిర్వహించనున్న తిరంగా యాత్రను విజయవంతం చేయాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాగి రాములు, పార్టీ సీనియర్ నాయకుడు, మాజీ విశ్వ హిందూ పరిషత్ జిల్లా అధ్యక్షుడు పబ్బ సత్యనారాయణ గుప్తా సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పిలుపు మేరకు దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న తిరంగా యాత్రలో భాగంగా రామాయంపేట పట్టణంలో మంగళవారం తిరంగా యాత్ర చేపట్టనున్నట్లు వారు తెలిపారు.మంగళవారం ఉదయం 10 గంటలకు పట్టణంలోని శివాజీ విగ్రహం వద్ద యాత్ర ప్రారంభమై పట్టణ పురవీధుల మీదుగా కొనసాగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి బిజెపి మెదక్ జిల్లా అధ్యక్షుడు వాల్దాస్ మల్లేష్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరుకానున్నట్లు తెలిపారు. తిరంగా యాత్రలో పట్టణంలోని అన్ని రాజకీయ పార్టీల నాయకులు, కుల సంఘాలు, వ్యాపార సంఘాలు, యువజన సంఘాలు, విద్యార్థులు, ప్రభుత్వ అధికారులు, మీడియా ప్రతినిధులు, దేశభక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని రాగి రాములు, పబ్బ సత్యనారాయణ గుప్తా పిలుపునిచ్చారు. దేశభక్తిని, జాతీయ సమైక్యతను చాటిచెప్పే ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు.



మధు చేసిన పాపం ఏంటి.. బీసీగా పుట్టడమే ఆయన తప్పా?

# నీలంపై నిర్లక్ష్యమేల!?

**సంగారెడ్డి జిల్లా రాజకీయాల్లో ముఖ్యంగా పటాన్‌చెరు నియోజకవర్గంలో బీసీ నాయకుడిగా అత్యంత ప్రజాదరణ పొందిన నీలం మధు ముదిరాజ్ విషయంలో కాంగ్రెస్ అధిష్టానం వ్యవహరిస్తున్న తీరు ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. అసలు నీలం మధు చేసిన తప్పేంటి? బీసీగా పుట్టడమే ఆయన చేసుకున్న నేరమా? అనే ప్రశ్నలు క్షేత్రస్థాయిలో గుప్పుమంటున్నాయి. నియోజకవర్గంలో ప్రజల మద్దతు, సొంత కేడర్, బహుజన వర్గాల్లో బలమైన పట్టు ఉన్నప్పటికీ ఆయనకు ఇప్పటివరకు ఒక్క పదవి కూడా దక్కకపోవడంపై కాంగ్రెస్ శ్రేణుల్లో తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతోంది.**

- (ప్రత్యేక ప్రతినిధి-సిరిన్యూస్)

- ఇంత ప్రజాదరణ ఉన్న నేతను విస్మరిస్తున్న అధిష్టానం
- బీసీలలో మంచి పట్టున్న నాయకుడిపై ఎందుకంత నిర్లక్ష్యం
- అగ్రకుల రాజకీయాల నడుమ అణగదొక్కబడుతున్న బడుగు నేత
- కాంగ్రెస్ పార్టీకి ఎంతో మైలేజ్ తెచ్చిన నీలం మధు
- ఈసారైనా పదవి కట్టబెట్టి రేవంత్ ప్రభుత్వం గౌరవించేనా?

### బీసీ వర్గాల్లో తిరుగులేని ప్రాముఖ్యత

పటాన్‌చెరు నియోజకవర్గంలో అత్యధిక సంఖ్యలో ఉన్న బీసీ సామాజిక వర్గాలలో నీలం మధుకు ఉన్న ప్రాముఖ్యత, పట్టు సాటిలేనివి. ముఖ్యంగా ముదిరాజ్ సామాజిక వర్గంతో పాటు ఇతర వెనుకబడిన వర్గాలన్నింటినీ ఒకే తాటిపైకి తెచ్చే సామర్థ్యం ఆయన సొంతం. బీసీ సంక్షేమం కోసం, వారి హక్కుల సాధన కోసం ఎల్లప్పుడూ ముందుండే నీలం మధును విస్మరించడం అంటే నియోజకవర్గంలోని మెజారిటీ బీసీ ఓటు బ్యాంకును పక్కన పెట్టడమేననే భావన వ్యక్తమవుతోంది.



## పటాన్‌చెరు గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరాలంటే మధు అవసరం తప్పనిసరి

### యువతలో తిరుగులేని క్రేజ్, ఫాలోయింగ్

పార్టీలకు అతీతంగా యువతలో, విద్యార్థి లోకంలో నీలం మధుకు ఉన్న క్రేజ్, ఫాలోయింగ్ సామాన్యమైనది కాదు. యువత ఆపదలో ఉంటే నేనున్నానంటూ ముందుకొచ్చే నైజం, సేవా కార్యక్రమాల ద్వారా ఆయన సంపాదించుకున్న ఆదరణ యువతను ఆకట్టుకుంటోంది. నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న యువ సంఘాలు, యూత్ క్లబ్బులు ఆయన వెంట నడవడానికి సిద్ధంగా ఉండటం ఆయన పొలిటికల్ పవర్‌ను నిరూపిస్తోంది.

### అగ్రకుల రాజకీయాల నడుమ అణచివేత?

రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ఎవరెవరికో ఉన్నత పదవులు, ఎమ్మెల్సీ స్థానాలు, కార్పొరేషన్ పదవులు దక్కాయి. కానీ, బీసీ సమాజంలో మంచి పట్టున్న నీలం మధుపై ఎందుకంత నిర్లక్ష్యమో అర్థం కావడం లేదని ఆయన మద్దతుదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎన్నికల సమయంలో 'బుల్లెట్ దించాం' అని చెప్పుకున్న అగ్రకుల నేతల రాజకీయాల నడుమ, క్షేత్రస్థాయిలో పార్టీ కోసం రాత్రింబవళ్లు శ్రమించిన బడుగు, బలహీన వర్గాల నేత అణగదొక్కబడుతున్నారనే విమర్శలు బలంగా వినిపిస్తున్నాయి. కాంగ్రెస్ పార్టీకి నియోజకవర్గంలో మంచి మైలేజ్ తెచ్చిపెట్టిన నేతకు తగిన గుర్తింపు దక్కకపోవడం పార్టీకే నష్టమని విశ్లేషకులు భావిస్తున్నారు.

### నిరంతరం పార్టీ కార్యక్రమాలతో క్షేత్రస్థాయిలో పట్టు...

ఎన్నికలు ఉన్నా లేకపోయినా, పదవి వచ్చినా రాకపోయినా నిరంతరం క్షేత్రస్థాయిలోనే ఉంటూ కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో ఆయన ముందుంటున్నారు. గడప గడపకూ పార్టీ జెండాను చేర్చుతూ, కాంగ్రెస్ సిద్ధాంతాలను ప్రచారం చేస్తూ రోజురోజుకూ తన పట్టును మరింత బలోపేతం చేసుకుంటున్నారు. నాయకులు వస్తుంటారు, పోతుంటారు కానీ క్షేత్రస్థాయిలో క్యాడర్‌ను కాపాడుకుంటూ పార్టీని ముందుకు నడిపిస్తున్న ఘనత నీలం మధుదే.

### ఈసారైనా కార్పొరేషన్ చైర్మన్ పదవి దక్కేనా?

ప్రస్తుతం రాష్ట్రంలో కార్పొరేషన్ చైర్మన్ల భర్తీ, నామినేటెడ్ పదవులకసరత్తు సాగుతున్నవేళ..ఈసారైనా రేవంత్ ప్రభుత్వం నీలం మధుకు ప్రాధాన్యమిచ్చి గౌరవిస్తుందా లేదా అనే ఉత్కంఠ నెలకొంది. బహుజన సామాజిక వర్గాలకు న్యాయం చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని, నీలం మధు వంటి బలమైన బీసీ నేతకు తగిన గుర్తింపు ఇస్తే అది పటాన్‌చెరుతో పాటు ఉమ్మడి మెదక్ జిల్లా వ్యాప్తంగా కాంగ్రెస్‌కు ఊపునిస్తుందని రాజకీయ వర్గాలు చెబుతున్నాయి.

### విస్మరిస్తే పార్టీకి తీవ్ర నష్టం తప్పదు

ఇంతటి ప్రజాదరణ, యువతలో క్రేజ్, బీసీ వర్గాల అండ ఉన్న నీలం మధును గనుక అధిష్టానం ఇప్పటికీ విస్మరిస్తే రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీకి తీవ్ర నష్టం వాటిల్లక తప్పదు. నియోజకవర్గంలో కాంగ్రెస్‌ను బ్రతికించుకోవాలన్నా, వచ్చే అసెంబ్లీ ఎన్నికల నాటికి పటాన్‌చెరు గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరాలన్నా ఆయన సేవలను సమర్థవంతంగా వాడుకోవాల్సిందే. నీలం మధుకు తగిన పదవి ఇచ్చి నియోజకవర్గంలో ప్రాధాన్యత కల్పిస్తేనే అక్కడ కాంగ్రెస్ గెలుపు సాధ్యమవుతుందని రాజకీయ విశ్లేషకులు స్పష్టం చేస్తున్నారు.